

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 18, మే 2026 | 16 పేజీలు


# బిల్లుల గోల్‌మాల్..?



వార్త

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 20, మార్చి 2026 | 16 పేజీలు

ముగ్గురు మొనగాళ్ళు...

## కార్పొరేషన్‌లో డీజిల్ కలకలం

## రికార్డులపై అధికారుల ఆరా...?

## కీలక విభాగాలకు నోటీసులు జారీ అయ్యే అవకాశం..!

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గత కొన్ని సంవత్సరాలుగా వాహనాలకు వినియోగించిన డీజిల్ బిల్లుల వ్యవహారం ఇప్పుడు నగరంలో చర్చనీయాంశంగా మారింది. సమాచార హక్కు చట్టం ద్వారా కొందరు సామాజిక కార్యకర్తలు సేకరించిన వివరాలు, ఆయా విభాగాల నివేదికల ఆధారంగా ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించినట్లు మున్సిపల్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ నేపథ్యంలో, గతంలో ఆయా విభాగాల్లో బాధ్యతలు నిర్వహించిన కొందరు అధికారులకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసేందుకు యంత్రాంగం సమాయత్తమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం...

2లో



16లో

## ఈఏపీసెట్ ఫలితాలలో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం






# వేసవిలో విద్యుత్ జాగ్రత్తలు



## ప్రమాదాలు సంభవిస్తే 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలి

- జాగ్రత్తలతోనే విద్యుత్ ప్రమాదాల నివారణ
- వేసవిలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువ
- కూలర్, ఫ్రిడ్జ్ ఏసీల టెంపరేచర్ ఎక్కువ
- బిల్డింగ్లపై మెయిన్ విద్యుత్ వైర్లు పై జాగ్రత్తలు తీసుకోవాలి
- చిన్నారులు విద్యుత్ వైర్లకు రెండు మీటర్ల దూరం ఉండాలి
- ఈదురు గాలుల సమయంలో విద్యుత్ స్తంభాలు వైర్ల వద్ద ఉండకూడదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: వేసవి కాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయి కాబట్టి పలు ముందు జాగ్రత్తలు తీసుకుంటేనే ప్రాణ ఆర్థిక నష్టం జరగ కుండా ఉండవచ్చు. వేసవికాలంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండడం కూలర్లు ఏసీలు ఫ్రిజ్లు అధికముగా వాడడం తోపాటు వడగాల్పులు సమయంలో విద్యుత్ స్తంభాల వద్ద గాని విద్యుత్ వైర్ల వద్ద గాని ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేకాకుండా వేసవికాలం కావడం చేత వ్యవసాయ పనులు వ్యవసాయ భూములలో ఎలాంటి పంటలు ఉండకపోవడం తో పశువులు గేదెలు గొర్లు మేకలు వ్యవసాయ భూముల్లోకి వెళ్లడం విద్యుత్ మోటార్ల వద్ద ఉన్న వైర్లతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

2లో

# వేసవిలో విద్యుత్ జాగ్రత్తలు

జాగ్రత్తలతోనే విద్యుత్ ప్రమాదాల నివారణ

వేసవిలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువ

కూలర్, ఫ్రిడ్జ్ ఏసీల టెంపరేచర్ ఎక్కువ

బిల్డింగ్లపై మెయిన్ విద్యుత్ వైర్లు పై జాగ్రత్తలు తీసుకోవాలి

చిన్నారులు విద్యుత్ వైర్లకు రెండు మీటర్ల దూరం ఉండాలి

ఈదురు గాలుల సమయంలో విద్యుత్ స్తంభాలు వైర్ల వద్ద ఉండకూడదు

ప్రమాదాలు సంభవిస్తే 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** వేసవి కాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయి కాబట్టి పలు ముందు జాగ్రత్తలు తీసుకుంటేనే ప్రాణ ఆర్థిక నష్టం జరగ కుండా ఉండవచ్చు. వేసవికాలంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండడం కూలర్లు ఏసీలు ఫ్రిజ్లు అధికముగా వాడడం తోపాటు వడగాల్పులు సమయంలో విద్యుత్ స్తంభాల వద్ద గాని విద్యుత్ వైర్ల వద్ద గాని ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేకాకుండా వేసవికాలం కావడం చేత వ్యవసాయ పనులు వ్యవసాయ భూములలో ఎలాంటి పంటలు ఉండకపోవడం తో పశువులు గేదెలు గొర్లు మేకలు వ్యవసాయ భూముల్లోకి వెళ్లడం విద్యుత్ మోటార్ల వద్ద ఉన్న వైర్ల తో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాటిని నీ వారించాలంటే రైతులు విద్యుత్ మోటార్ల వద్ద ఉన్న వైర్లను ప్రమాదాలు జరగకుండా పైకి కట్టవలసి ఉంటది లేకపోతే విద్యుత్ మోటార్ల ఫీజులు తీసి ఉంచితే కొంతవరకు విద్యుత్ ప్రమాదాలు నివారించవచ్చు. అలాగే వేసవికాలంలో గాలి దుమారాలు ఈదురుగాలులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉంటాయి కాబట్టి పెద్దలు చిన్నలు విద్యుత్ పోల్ల వద్ద కానీ విద్యుత్తు వైర్ల కింద కానీ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, అంతేకాకుండా గేదలు పశువులను విద్యుత్ స్తంభాల వద్ద వైర్ల కింద కట్టేసి ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేకాకుండా వేసవి కాలం కాబట్టి స్కూలు కాలేజీలు సెలవులు ఉండటంతో విద్యార్థులు ఇంటి వద్ద తోపాటు బంధువుల ఇళ్లలోకి వెళ్లడం డాబాలపై ఆటలాడుకోవడం డా బాల పక్కనుండే 33/11 విద్యుత్ వైర్లు ఉంటే వాటికి రెండు మీటర్ల దూరం తప్పనిసరిగా ఉంచాలి, ఆవార్లపైన ఇనుప రాడ్లు కట్టెలు ప్లాస్టిక్ వస్తువులు వేసి ఆడుకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటాయి డా భాల వద్ద ఎక్కడైనా విద్యుత్ వైర్లు ఉంటే విద్యుత్ శాఖ అధికారులకు తెలిపి ప్లాస్టిక్ పైపులతో జాగ్రత్తలు తీసుకుంటే కొంతవరకు ప్రమాదాలు నివారించవచ్చు. పట్టణాలు




గ్రామాలలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల దూరంగా ఉండడంతో పాటు వాటిని ముట్టుకోవద్దు. వాటికి పశువులను గేదెలను మూవజీవాలను దూరంగా ఉంచాలి. ఎక్కడైనా అకస్మాత్తుగా తూత్ ప్రమాదాలు సంభవిస్తే 1912 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయగానే విద్యుత్ శాఖ అధికారులు ఆ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద నివారణకై జాగ్రత్తలు తీసుకుంటారు. అంతేకాకుండా ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఎలాంటి సలహాలు సూచనలు అయినా తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవచ్చు. ఈ వేసవి కాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించాలంటే ఎండ వేడిమి ఎక్కువ ఉండడం చేత కూలర్లు ఏసీలు ఫ్రిజ్ల విద్యుత్తు టెంపరేచర్ ఎక్కువగా ఉంటది కాబట్టి వాటిని ఎప్పుడు గమనిస్తూ ఉండాలి చిన్నపిల్లలను విద్యుత్ వైర్లకు దూరంగా ఉండేటట్లు గమనిస్తూ ఉంటే విద్యుత్తు ప్రమాదాలు ప్రాణం నష్టం ఆస్తి నష్టం జరగకుండా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. టెంపరేచర్ ఎక్కువ ఉన్న వాటిపై జాగ్రత్తలు తీసుకోవాలి ప్రమాదం సంభవిస్తే1912 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలి..బి సుదర్శనం విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ జగిత్యాల జిల్లా..వేసవికాలంలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటాది కాబట్టి కూలర్లు ఫ్రిజ్లు ఏసీలు టీవీలు టెంపరేచర్ ఎక్కువగా ఉంటాయి కాబట్టి అవి వేడి కి కాలిపోయే ప్రమాదాలు ఉండడం చేత వాటిని ఎప్పుడు గమనిస్తూ ఉండాలి అంతేకాకుండా ఎదురుగాలులు గాలి దుమారం ఉన్నప్పుడు స్తంభాల వద్ద గాని విద్యుత్ వైర్ల కింద గాని చిన్నపిల్లలు పెద్దలతో పాటు మూగజీవాలను కూడా ఆ ప్రాంతాల్లో ఉంచవద్దని చిన్న పిల్లలను డా భాలపైన ఆడుకునేటప్పుడు విద్యుత్ వైర్ల కు రెండు మీటర్ల దూరం ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని పంట పొలాల్లో గేదెలు ఆవులు మూగజీవాలు ఎక్కువగా వెలుతాయని విద్యుత్ వైర్లు తో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు నివారించవచ్చని పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

జిల్లా అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయి పర్యటనలు, పర్యవేక్షణ

ఇప్పటి దాకా 16,511 మంది రైతుల నుంచి 1,33,125 మెట్రిక్ టన్నుల సేకరణ

రైతులకు రూ.188 కోట్ల 37 లక్షలు చెల్లింపు

వాహనాల కొరత అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**సిరిసిల్ల బ్యూరో, మే 17, ప్రభాతవార్త** జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది. ఇప్పటి దాకా 1,33,125 లక్షల మెట్రిక్ టన్నుల సేకరించగా, 44 శాతం పూర్తి అయింది. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారి, కొనుగోలు కేంద్రాలకు, మిల్లులకు, గోడౌన్లకు ప్రత్యేక అధికారులను నియమించి.. కొనుగోళ్లు, తరలింపు, అన్ లోడింగ్ సాఫీగా ముందుకు సాగేలా పక్కా ప్రణాళిక ప్రకారం అధికార యంత్రాంగం ముందుకు సాగుతున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, ప్యాక్స్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 236 కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించడానికి, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ క్రమం తప్పకుండా పరిశీలిస్తూ.. ప్రక్రియ సజావుగా సాగేలా చూస్తున్నారు. అధికారులు, సిబ్బందికి సలహాలు, సూచనలు అందిస్తున్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఇతర సిబ్బంది తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచనలు చేస్తూ, కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం అయ్యేలా దృష్టి సారిస్తున్నారు. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నారు. వాహనాలు అందుబాటులో ఉండేలా. రైతుల నుంచి తూకం వేసి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేస్తున్నారు. ఈసారి ధాన్యం తరలింపులో లారీలు, వ్యాన్లు, ట్రాక్టర్లకు అనుమతి ఇచ్చి.. ధాన్యం తరలింపులో ఇబ్బందులు రాకుండా చూస్తున్నారు. ధాన్యం నిల్వలో ఇబ్బందులు దూరం చేసేందుకు..ధాన్యం నిల్వలో ఇబ్బందులు దూరం చేసేందుకు జిల్లాలోని మార్కెట్ యార్డ్ గోదాములు, అపరల్ పార్క్ కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అక్కడ ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూస్తూ.. వారికి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం సౌకర్యాలు కల్పిస్తున్నది. ఇప్పటికే 44 శాతం పూర్తి..జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటిదాకా



16,511 మంది రైతుల నుంచి 1,33,125 మెట్రిక్ టన్నులు సేకరించారు. దాదాపు 44 శాతం సేకరణ లక్ష్యం పూర్తి అయింది. రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటిదాకా రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.188 కోట్ల 37 లక్షలు జమ చేశారు.

# పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లను ఏడాదిలోపు పూర్తి చేస్తాం.

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**ధర్మపురి, ప్రభాతవార్త.** రైతుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని, ధర్మపురి నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లను ఏడాదిలోపు పూర్తి చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణ శివారులో గల అక్కపల్లి చెరువును నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్కపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులను చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని కోరడం జరిగిందని అన్నారు. అలాగే వీటికి సంబంధించిన నిధుల విడుదల కోసం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలవడం జరిగిందని పేర్కొన్నారు. అక్కపల్లి రిజర్వాయర్ పండ్లను త్వరలోనే ప్రారంభిస్తామని, రైతుల ప్రయోజనం కోసం నియోజకవర్గంలోని 5 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని వివరించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అటవీశాఖ అనుమతి లేకుండానే రోల్ల వాగు ప్రాజెక్టు పనులను ప్రారంభించి, ఒక ఎకరానికి సైతం నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు. అటవీశాఖ అనుమతులు తీసుకొని ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. గోదావరి పుష్కరాల కోసం త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# బిల్లుల గోల్ మాల్ ....?

కార్పొరేషన్లో డీజిల్ కలకలం

రికార్డులపై అధికారుల ఆరా...?

కీలక విభాగాలకు నోటీసులు జారీ అయ్యే అవకాశం..!

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో గత కొన్ని సంవత్సరాలుగా వాహనాలకు వినియోగించిన డీజిల్ బిల్లుల వ్యవహారం ఇప్పుడు నగరంలో చర్చనీయాంశంగా మారింది. సమాచార హక్కు చట్టం ద్వారా కొందరు సామాజిక కార్యకర్తలు సేకరించిన వివరాలు, ఆయా విభాగాల నివేదికల ఆధారంగా ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించినట్లు మున్సిపల్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ నేపథ్యంలో, గతంలో ఆయా విభాగాల్లో బాధ్యతలు నిర్వహించిన కొందరు అధికారులకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసేందుకు యంత్రాంగం సమాయత్తమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం...

## రికార్డుల లభ్యతపైనే ప్రధాన దృష్టి:

కార్పొరేషన్ వాహనాల డీజిల్ వినియోగానికి సంబంధించిన లాగ్బుక్స్, ట్రిప్ షీట్లు, ఫీల్డ్ డ్యూటీ రిజిస్టర్ల లభ్యతపై ప్రస్తుతం అంతర్గత విచారణ జరుగుతున్నట్లు సమాచారం. వాహనాలు క్షేత్రస్థాయిలో తిరిగిన రోజులకు, వాటికి మంజూరైన డీజిల్ పరిమాణానికి మధ్య ఉన్న సాంకేతిక వ్యత్యాసాలపై అధికారులు నివేదికలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది..గత కొన్నేళ్లుగా జరిగిన డీజిల్ వ్యయాన్ని పునఃసమీక్షించే పనిలో సంబంధిత సిబ్బంది నిమగ్నమయ్యారు. రికార్డుల నిర్వహణలో లోపాలు ఎక్కడ జరిగాయి అనే కోణంలో విచారణ సాగుతోందనే చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది..కొన్ని వాహనాలు తక్కువగా తిరిగినా ఎక్కువ బిల్లులు చూపించారనే ఆరోపణలు సామాజిక మాధ్యమాల్లో, ఆర్టీఐ దరఖాస్తుల్లో వ్యక్తమవడంతో, అసలు క్షేత్రస్థాయిలో ఏం జరిగిందనే లీగల్ స్క్రూటినీ ప్రారంభమైందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

## త్వరలోనే పూర్తిస్థాయి నివేదిక..?

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రాథమిక సమాచారం ఆధారంగా ఉన్నతాధికారులు ఒక నివేదికను సిద్ధం చేస్తున్నట్లు భోగట్టా. రికార్డుల నిర్వహణ సరిగ్గా లేకపోవడానికి గల కారణాలపై అప్పటి ఫీల్డ్ సిబ్బంది, పర్యవేక్షక అధికారుల నుంచి వివరణ కోరనున్నట్లు సమాచారం. ఇది కేవలం పరిపాలనాపరమైన లోపమా లేక మరేదైనా కారణం ఉందా అనేది పూర్తిస్థాయి విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందనే చెప్పుకోవచ్చు.. ఏది ఏమైనప్పటికీ, ప్రజాధనానికి సంబంధించిన వ్యవహారం కావడంతో ఈ ఖిడీజిల్ బిల్లులఖి అంశం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో ప్రస్తుతం తీవ్ర చర్చకు దారితీసింది. ఉన్నతాధికారులు స్పందించి, పూర్తి స్థాయిలో విచారణ చేపడితే డీజిల్ అక్రమ బిల్లుల గోల్ మాల్ బయటకు వచ్చే అవకాశం ఉందని నగర ప్రజలు చర్చించుకుంటున్నారు..









# కొనుగోలు సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలి

### - కలెక్టర్ శ్రీ హర్ష

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, లిఫ్టింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మండలంలోని మడిపల్లి కాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, గంగారం ఐకేపీ కేంద్రాన్ని, అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న వరి ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.అనంతరం మండలంలోని మంగపేట గ్రామంలో ఉన్న అన్నదాత రైస్ మిల్లును సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ప్రతిరోజూ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ త్వరితగతిన పూర్తిచేయాలని, లారీల షెడ్లు పెండింగ్‌లో ఉండకుండా క్రమం తప్పకుండా



క్లియర్ చేయాలని మిల్లర్లకు ఆదేశించారు.రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు.అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేసి రైతులక్కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు, రవాణా ప్రక్రియలను సజావుగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ సిబ్బంది రవీందర్, రాజి రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :**



నగరంలోని బస్టాండ్ సమీపంలో ద్విచక్ర వాహనం ఢీకొని ఒక వృద్ధురాలు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది. వన్ టౌన్ పోలీసుల కథనం వరకు మానకొండూరు మండలం జగ్గయ్య పల్లికి చెందిన భూదమ్మ(85) రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటన లో తీవ్రగా యాలు ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందడంతో పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనదారుడు దుర్గం శేఖర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్టౌన్ సీఐ రామచంద్రరావు తెలిపారు.

## కారు ఢీకొని మహిళ మృతి

### -ఒకరికి గాయాలు

**సారంగాపూర్ ప్రభాతవార్త:**



సారంగాపూర్ మండలంలోని పోతారం పంచాయతీ పరిధిలోని గణేశ్ పల్లి వద్ద దావల్ల లక్ష్మి(60) అనే మహిళ ఆదివారం సాయంత్రం రోడ్డు సమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందగా మరోకరు తీవ్రంగా గాయపడ్డ సంఘటన చోటు తీసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం మండలం లోని రంగపేట గ్రామానికి చెందిన శివరాత్రి నిమేష్, అత్తమ్మ అయిన దావల్ల లక్ష్మిని తన స్కూటిపై ఎక్కించుకుని ఆదివారం సాయంత్రం గణేష్ పల్లిలో లక్ష్మి ఇంటివైపు వెళ్తున్నారు. మహారాష్ట్రకు చెందిన డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా నిరక్ష్యంగా కారు నడుపుతు స్కూటిని వెనుక నుండి ఢీ కొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే చికిత్స నిమిత్తం జగిత్యాల తరలిస్తుండగా మార్గమధ్యలో లక్ష్మి మృతిచెందినట్లు పేర్కొన్నారు. నిమేష్ తలకు తీవ్రంగా గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సంఘటన స్థలాన్ని సారంగాపూర్ ఎస్ఐ గీత పరిశీలించి వివరాలు తెల్సుకున్నారు. స్కూటీ ని ఢీకొన్న ధర్మపురి వైపు వెళ్తుండగా అక్కడే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కారును ధర్మపురిలో పట్టుకున్నారు. మృతురాలికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు నే నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## కారును ఢీకొన్న ఇసుక లారీ

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండలంలోని అన్నారం గ్రామంలో కారును ఇసుక లారీ కొన్న సంఘటనలో కారు నుజ్జునుజు కాగా, డ్రైవర్ రవికి స్వల్ప గాయాలైనట్లు ఆదివారం తెలిపారు. వెల్ది గ్రామానికి చెందిన ఏ. రవి తన కారులో మానకొండూరు నుండి అన్నారం వైపుగా వెల్ది గ్రామానికి వెళుతుండగా అన్నారం గ్రామంలో ప్రధాన మూలమలుపు వద్ద వీణవంక నుండి మానకొండూరు వైపుకు వెళుతున్న ఇసుక లారీ డ్రైవర్ అతివేగంతో, నిరక్ష్యంగా నడిపి కారును ఢీకొనడంతో కారు నుజ్జు నుజ్జు నుజ్జు కాగా డ్రైవర్ రవికి స్వల్ప గాయాలతో బయటపడ్డాడని తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు పోలీసులకు ఫిర్యాదు చేపట్టినట్లు తెలిపారు.

## రామంచ శివాలయంలో చోరీకి యత్నం

గ్రామస్థుల చాక చక్యంతో పారిపోయిన దొంగ

ఘటన స్థలంలో బైక్ వదిలివేసిన దొంగ

పోలీసులకు సవాలుగా మారిన వైనం

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**




చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పురాతన శివాలయంలో శనివారం రోజు రాత్రి దొంగలు చోరీకి యత్నం చేసిన తీరును సీసీ కెమెరాలు సహాయంతో పసిగట్టిన గ్రామస్తులు దొంగను పట్టుకోవడానికి శతవిధాల ప్రయత్నం చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి సుమారు 10:30 సమయంలో ఒక గుర్తు తెలియని దొంగ ముఖానికి మాస్క్ ధరించి ఆలయంలోకి ప్రవేశించగానే సీసీ కెమెరాలో వచ్చిన అప్డేట్ సమాచారాన్ని ఒక గ్రామస్తుడు సోషల్ మీడియా ద్వారా ఇతర గ్రామస్తులకు సమాచారం అందించాడు. వెంటనే అలర్ట్ అయిన గ్రామస్తులు దాదాపుగా ఒక 50 మంది వరకు ఆలయమునకు చేరుకునే ప్రయత్నం చేసే లోపే పసిగట్టిన దొంగ తను తెచ్చుకున్నటువంటి బైక్ ను సైతం వదిలేసి పరారీ అయినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు అతి తొందరగా అలర్ట్ కావడంతో దొంగను చోరీ చేయనివ్వకుండా ఆలయంలోని హుండీని ఇతర విలువైన వస్తువుల్ని కాపాడుకోగలిగారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించిన గ్రామస్తులు బైక్ ను సైతం పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. దొంగలు వదిలేసిన బైక్ ఇదే మండలానికి చెందిన ఒక వ్యక్తిది అని తెలిసింది తను ఎవరికో అమ్మినట్లు కూడా తెలిసింది. ఆదివారం రోజు ఈ ఘటనకు సంబంధించిన వివరాలన్నింటితో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రామంచ గ్రామస్తులు తెలిపారు.గత సంవత్సరం క్రితం కూడా ఇదే ఆలయంలో హుండీ పగలగొట్టి నగదు తో పాటు వివిధ వస్తువులు దాదాపు 50 వేల రూపాయల విలువైనవి కూడా చోరీకి గురైనట్లు సమాచారం. ఆలయంలో చోరీకి ప్రయత్నం చేసిన దుండగుడి ముఖం మాస్క్ తో కప్పి ఉంచడం వలన గుర్తించడం కష్టంగా ఉన్నట్లు, అదేవిధంగా బైక్ ఆధారంగా సదరు దొంగలను పోలీసులు ఎంత తొందరగా పట్టుకుంటారో లేదో చూడాలి. చో యత్నం సీసీ కెమెరాలో చూసి భయం తో గ్రామస్థులు వణికి పోతున్నారు. దొంగ చేతిలో గొడ్డలి, ముఖానికి మాస్క్ ధరించిన దృశ్యం సీసీ రికార్డుల్లో భద్రంగా ఉన్న ఫోటోను పై చిత్రం లో చూడవచ్చు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన విద్యా వారోత్సవాలు

**వర్ధన్నపేట/మే 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాల ముగింపు సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ పోచయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఈగ మల్లేశం మాట్లాడుతూ.. చదువు అనేది మనిషికి విజ్ఞానాన్ని, వినయాన్ని, సంస్కారాన్ని నేర్పుతుందని అన్నారు. విద్య కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకూడదని, సమాజంలో ఎలా మెలగాలో.. ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా సొంత కాళ్లపై ఎలా నిలబడాలో నేర్పే దిక్సూచిలా చదువు ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. కేవలం డిగ్రీ పట్టాలు సంపాదించడమే విద్య పరమార్థం కాదు. తోటి మనుషులతో సామరస్యంగా జీవించడం, ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవడం విద్యార్థులు అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# నేరాలు-దారుణాలు

## దాడి సంఘటనలో ఇరువురిపై కేసు నమోదు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

లారీ డ్రైవర్ పై దాడి చేసిన ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ ఆదివారం తెలిపారు. గంభీరావుపేట మండలం సముద్రాలింగాపూర్ గ్రామం నుండి మండల కేంద్రానికి ధాన్యం లారీ శనివారం మండల కేంద్రానికి తీసుకు వస్తుండగా లారీ డ్రైవర్ పల్లపు రవి పై ఇదే గ్రామానికి చెందిన మహమ్మద్ అన్వర్, మహమ్మద్ జావిద్ లు దాడి చేశారు. డ్రైవర్ పై దాడి జరిగిన తక్షణమే దాడిని నిరసిస్తూ లారీ డ్రైవర్ అసోసియేషన్ నాయకులు రెవెన్యూ ఎదుట నిరసన వ్యక్తం చేసి, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని లారీ యజమానుల సంఘం డిమాండ్ చేస్తున్నారు. దాడి చేసిన ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా లారీల బంద్ కు పిలుపిస్తామని సంఘం నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

## ఈతకు వెళ్లి యువకుడు మృతి

### -బండపల్లిలో విషాదం

**చందుర్తి / ప్రభాతవార్త:**



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మల్యాల సృజన్( 18) సంవత్సరాల యువకుడు ఆదివారం ఊర చెరువులో ఈతకు వెళ్లి మృతి చెందాడు, సృజన్ వేములవాడలో ఇంటర్మీడియట్ చదివాడు, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో పరీక్ష తప్పడంతో శనివారం సప్లమెంటరీ పరీక్ష రాశాడు, ఆదివారం టెంట్ హౌస్ పని ఉందని ఇంటి నుంచి బయటకు వెళ్లిన సృజన్ గ్రామ సమీపంలో ఊర చెరువులో ఈత కోసం దూకడంతో ప్రోక్లైన్ గోతిలో పడి ఊపిరాడక మృతి చెందాడు, సృజన్ బట్టలను చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో గ్రామస్తులు చెరువులోకి దిగి సృజన్ కోసం గాలింపు చర్యలు చేపట్టగా ఎట్టికెలకు శవం లభించింది, సంఘటన స్థలాన్ని చందుర్తి ఎస్ఐ రమేష్ సందర్శించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ఆసుపత్రికి తరలించారు, కుమారుడు మృతి చెందడంతో తండ్రి నర్సయ్య , తల్లి సప్న రోదనలు మిన్నంటాయి. మృతుడు తండ్రి నర్సయ్య బండపల్లి గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

**ఓదెల,ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామానికి చెందిన రాసపెల్లి రాజయ్య తండ్రి లక్ష్మయ్య(76) సంవత్సరాలు రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి మద్యానికి బానిసైనాడు అని కుటుంబ సభ్యులు మందలించగా జీవితంపై విరక్తి చెంది మే16న శనివారం ఉదయం 10:30కు తన ఇంటిలో గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ నిన్న రాత్రి 11 గంటలకు చనిపోయాడు అని మృతుడి భార్య రాసపల్లి రాజమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుని మృతి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్ శివారులో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. రూరల్ పోలీసుల కథనం మేరకు గోపాల్ పూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి సాయికుమార్ 25 తన కెటిఎమ్ ద్విచక్ర వాహనంపై కరీంనగర్ నుండి గోపాల్ పూర్ వైఫ్ కు వెళ్తుండగా కుక్క అడ్డురాగా తప్పించేందుకు పక్కకు వెళ్లడంతో అతి వేగంగా ఉన్న వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ఘటనలో సాయికుమార్ తీవ్రగాయాలయి అక్కడికక్కడే మృతిచెంద డం మరో యువకుడు యశ్వంత్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. యశ్వంత్ ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్ట మార్టం కు తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ప్రభాకర్

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గోట్టే ప్రభాకర్ నియామకమయ్యారు, ప్రభాకర్ చందుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా, నాయకునిగా పనిచేసే అంచెలంచెలుగా ఎదిగారు, ప్రభాకర్ 1995లో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రధాన అనుచరుడుగా ఉంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయడంతో మండల అధ్యక్ష పదవి వివరించింది, విశ్వాసనీయత, విధేయత, కష్టపడే తత్వానికి లభించిన గుర్తింపుగా పదవి వరించింది,ప్రభాకర్ ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు, అలాగే చందుర్తి సర్పంచ్ గా కూడా పనిచేసి గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్ది జాతీయ అవార్డు సాధించారు, ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ చందుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు, తన నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ మంత్రి రాజేశం గౌడ్ ని పరామర్శించిన మాజీ మంత్రి, బి ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రి, మాజీ తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్ కి ఇటీవల మోకాలు మార్పిడి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో, మాజీ మంత్రి మరియు బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, రాజేశం గౌడ్ త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షి ంచారు.

# నీతి,నిజాయితీకి మారుపేరు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ జి. చంద్రయ్య

## మాజీ మంత్రి గొడిశెల రాజేశం గౌడ్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్,డాక్టర్ జస్టిస్ జి. చంద్రయ్య అకాల మరణం బాధాకరమని మాజీ సీనియర్ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్ విచారం వ్యక్తంచేశారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత హైకోర్టు జడ్జి జి చంద్రయ్య తోఉన్నఅనుబంధం గుర్తు చేసుకుంటూ,న్యాయం, నిజాయితీ, సేవాభావంతో ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానంసంపాదించుకున్నారని వారి మరణం న్యాయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.డా.జస్టిస్.జి.చంద్రయ్య తన సేవల ద్వారా సమాజానికి మార్గదర్శకులుగా నిలిచారని,ఆయన జీవితం ఎంతోమందికిస్ఫూర్తిదాయకమని తెలిపారు.వారి ఆత్మకు శాంతిచేకూరాలని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మీసేవ సెంటర్ ప్రారంభించిన కాంటెస్ట్,కార్పోరేటర్,రాజారపు.స్వామి

కాజిపేట్ మండల్ మే17(ప్రభాతవార్త)

44 డివిజన్ నగరం కడిపికొండ ఇందిరమ్మ కాలనీ మురారి రాకేష్ మీసేవ సెంటర్,ఏర్పాటు చేశారు.ఈ ప్రారంభోత్స వ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 44వ డివిజన్ అధ్యక్షులు కాంటెస్ట్ కార్పోరేటర్, రాజారపు. స్వామి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి మీసేవ ఆన్లైన్ సేవలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శ్రమశక్తి అవార్డు గ్రహీత సిఐటియు నగర,కార్యదర్శి,పంకెర్ల.కుమారస్వామి ఇందిరమ్మ కాలనీ గ్రామ అధ్యక్షులు, సిలువేరు.కరుణాకర్ కాలనీ పెద్దలుర్యాకల. సత్యం,బాంగ్యా.నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రాజారావు. కిరణ్, నాగపురి .శ్రీకాంత్, కుమారస్వామి ,బొందుగుల. శివ,చిరుత. శ్రీనివాస్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గుక్కెడు నీటి కోసం తప్పని తిప్పలు

## -బేతోలు గ్రామంలోని ఎస్సీ కాలనీకి మిషన్‌భగీరథ నీటిని అందజేయాలి

## -ఖాళీ బిందెలతో మహిళల నిరసన

మహబూబాబాద్ రూరల్,మే17,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని బేతోలు గ్రామం 6వ వార్డులోని ఎస్సీ కాలనీ ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని ఇతర ప్రాంతాలకు భగీరథ నీరు వస్తున్నప్పటికీ తమ కాలనీకి మాత్రమే నీటి సరఫరా నిలిచిపోయింని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదివారం ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. గతంలో భగీరథ పైప్‌లైన్ కాలనీలో వేసినా కనెక్షన్ మాత్రం ఇవ్వలేదని దీంతో తాము నల్లాబావిపై ఆధారపడాల్సి దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ బావిలో కూడా నీటిమట్టం తగ్గిపోవడంతో నీరు దొరుకడం లేదని గుక్కెడు నీటి కోసం తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మిషన్ భగీరథ నీటిని కాలనీకి సరఫరా అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌బాబా, సంతోష్, పీరయ్య, రాజు, శ్రీను, వేణు, ముత్తయ్య, ఉమ, పద్మ, నాగలక్ష్మి, రేణుక, చంద్రమ్మ, సుభద్ర, జయ తదితరులు పాల్గొన్నారు.

# హైపర్ టెన్షన్‌పై అప్రమత్తంగా ఉండాలి

## -ఘనంగా ప్రపంచ రక్తపోటు దినోత్సవం

## -డాక్టర్ గుగులోతు రవి

మరిపెడ,మే17,ప్రభాతవార్త:

హైపర్ టెన్షన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ రవి సూచించారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన మాట్లాడుతూ హైపర్ టెన్షన్‌ను 'నిశ్శబ్ద హంతకుడు'గా పెర్కొన్నారు. ఎలాంటి లక్షణాలు లేకపోయినా రక్తపోటు కారణంగా ప్రాణాపాయం కలుగవచ్చున్నారు. రక్తపోటు సాధారణ స్థాయి 120/80గా ఉండాలని 140/90గా ఉంటే హై బీపీగా పరిగణిస్తారన్నారు. 30ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా బీపీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. రక్తపోటును నిర్లక్ష్యం చేస్తే గుండెపోటు, పక్షవాతం, చూపు కోల్పోయే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. బీపీ నియంత్రణకు రోజువారి ఆహారంలో ఉప్పు తగ్గించడం, ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం, ప్రతి రోజు కనీసం 30నిమిషాలు నడక/వ్యాయామం చేయడం అవసరం అన్నారు. దూమపానం, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, మానసిక ఒత్తిడిని తగ్గించుకొని సరిపడా నిద్ర తీసుకోవాలన్నారు. వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడితే రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చున్నారు. ప్రజలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్‌ఐవి బాధితులకు మద్ధతుగా నిలువాలి

మహబూబాబాద్ టౌన్,మే17,ప్రభాతవార్త:



హెచ్‌ఐవి బాధితులకు మద్ధతుగా నిలువాలని వారిపై వివక్షతను చూపరాదని డాక్టర్ అర్జున్‌నాయక్ అన్నారు. హెచ్‌ఐవి ఎయిడ్స్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవడంలో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ హెచ్‌ఐవి బాధితులకు అండగా ఉండేలా, వారిలోని అపోహను తొలగించడానికి, ఐక్యతను తెలుపడానికి ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. దిశా సిఎస్ఓ సారయ్య, ఐసిటిసి కౌన్సిలర్ రమేష్, ఎల్‌ఏసిప్లస్ స్టాఫ్ నర్సు జ్యోతి, మేనేజర్ రమేష్, సరస్వతి, గౌతమి, మానస, సర్వోదయ టీం, చైల్డ్ ఫండ్ ఎన్జీవో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తెలిపారు.ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, తేమ పేరిట కోతలు, గన్నీ సంచుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని విమర్శించారు.మొక్కజొన్నకు కేంద్రం రూ.2400 మద్దతు ధర ప్రకటించినా రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, తేమ నిబంధనలు సడలించాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రమాదవశాత్తు మామిడితోట దగ్ధం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కొండాపూర్ శివారు నందు గల చిపిరి శెట్టి మల్లారెడ్డికి చెందిన మామడితోటలో అగ్ని ప్రమాదం జరగగా, మామిడి చెట్లు ఆహుతయ్యాయి. ప్రక్క పొలంలో వరికుప్పలు తగులబెట్టే క్రమంలో నిప్పు కనికలు గడ్డికి అంటుకొని ప్రమాదం జరిగిందని,5 సంవత్సరాలు పెంచిన దాదాపు రెండు వందల చెట్లు దగ్ధమైయ్యాయని, ప్రభుత్వం ఆడుకోవాలని కోరుతున్నాడు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని అయిలాపూర్ గ్రామంలో కోరుట్ల సర్కిల్ పోలీసు ఆధ్వర్యంలో గ్రామస్తులకు, పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సైబర్ క్రైమ్, సిసి కెమెరాల ఏర్పాటు, గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ లక్షీ ్మనారాయణ మాట్లాడుతూ వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ అరెస్టులు ఉండవని సూచించారు. ఎస్సై చిరంజీవి, సర్పంచ్ ద్యావనపెల్లి రామకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 17, ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా స్పష్టం చేశారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో“ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక” విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో కార్యక్రమాలు విజయవంతమయ్యాయని తెలిపారు.ప్రభుత్వ బడులే బెటర్ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. “నేను కూడా ప్రభుత్వ బడిలోనే చదువుకున్నాను. ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి వచ్చిన ఎందరో ప్రపంచస్థాయిలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు” అని గుర్తు చేశారు. చదువుతో పాటు సృజనాత్మకత ముఖ్యంవిద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటలు, పాటలు, యానిమేషన్, డాన్స్, పెయింటింగ్ వంటి రంగాల్లోనూ రాణించాలని సూచించారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. జిల్లాకు గర్వకారణంఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారని, ఇది జిల్లాకే గర్వకారణమని అన్నారు. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ప్రతిభకు పట్టంకార్యక్రమంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులను, ఉపాధ్యాయులను కలెక్టర్ నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఏసీజీఈ పరమేశ్వర్, ఇతర అధికారులు, ఎంఈఓలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయండి

అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రాములు

చెన్నూరు, కోటపల్లి,జైపూర్ మండలాల్లోని కొనుగోలు కేంద్రాల సందర్శన

**చెన్నూరు, మే 17, ప్రభాతవార్త :**



కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాములు అధికారులకు సూచించారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి, చెన్నూరు మండలాలలోని ఏఎంవి గోదాములు, జైపూర్ మండలం రామారావుపేట లోని సుముఖ గోదామును అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా గోదాములకు తరలించడం జరుగుతుందని, గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. వరి ధాన్యం దిగుమతిని త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని తెలిపారు.అనంతరం కోటపల్లి మండలం శంకర్ పూర్ లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ రాఘవేంద్ర, సి.ఐ. లతో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతూ రైతులుతేమ శాతం చూసుకొని, తాలు, తప్ప, ఎలాంటి మట్టి గడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో రైతులు ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**-కలెక్టర్ కె. హరిత**

**కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 17, ప్రభాతవార్త :**



ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా విజయోత్సవ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కామ్డే అనిల్ కుమార్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయిలో నిలుస్తారని, ప్రభుత్వ పాఠశాలలలో నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు సహకారం అందించాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు తెలియజేసి పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్యను పెంచాలని తెలిపారు.అనంతరం ప్రభుత్వస్థానిక సంస్థల ఉన్నత పాఠశాలల నుండి 10వ తరగతిలో జిల్లా టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులతి పాటు క్రీడలలో జాతీయ స్థాయిలో పాల్గొన్న ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 10వేల రూపాయలు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి లలిత, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అలీ బిన్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అహ్మద్, , ఏ సి జి ఈ జనార్ధన్, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, కోఆర్డినేటర్లు లతీఫ్, శాంతి కుమార్, భాగ్యలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా



**చందుర్తి / ప్రభాతవార్త** చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామ శివారు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఆదివారం అక్రమంగా మట్టిని తరలించారు, గత వారం రోజుల నుండి ప్రొక్లైన్ ఏర్పాటుచేసి రైతుల పేరిట మట్టిని తరలిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జెసిపి ని ఏర్పాటుచేసి మట్టిని తరలిస్తున్నట్లు తెలిసింది, ఇది ఇలా ఉండగా ఆశీరెడ్డిపల్లె తిమ్మాపూర్ గ్రామంలో కూడా అక్రమ మట్టి వ్యాపారం జరుగుతుందని ఆ గ్రామస్తులు తెలిపారు, ఈ విషయమైనా రెవెన్యూ వివరణ కోరగా నర్సింగాపూర్ గ్రామ శివారులో మట్టి తరలింపు విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు.

# మండల ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కోరారు కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ కొలుపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నేటితో ప్రారంభమైన ఉత్సవాలు మంగళవారం వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో మొదటి రోజు గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి గౌడ కులస్తులు బోనాల సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య శివశక్తులనుత్యాల మధ్య పురవీధుల గుండా పోచమ్మ ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించారు. బోనాల వేడుకల్లో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సర్పంచ్ ఆరెల్లి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు,గ్రామ దేవత పోచమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, పంటలు బాగా పండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు వీరగోని సదయ్య, ఉపాధ్యక్షులు గోపగోని రాజయ్య, డైరెక్టర్లు గోపగోని సమ్మయ్య, గోపగోని శ్రీనివాస్, గోపగోని సదయ్య, గట్టు రమేష్,గట్టు సదయ్య, బొంగుని శ్రీనివాస్, గోపగోని శ్రీనివాస్, గౌడ సంఘ కులస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రీకొడుకులను పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ

‘మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన నాయకులు గత 20 రోజుల క్రితం కొల్వాయిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామకిష్టు గంగాధర్ మరియు వారి కుమారుడు పృథ్వీరాజ్‌లను గౌరవ శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) శ్రీ ఎల్.రమణ పరామర్శించారు.ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్సీ రమణ గారు బాధితుల ఆరోగ్య పరిస్థితిని దగ్గరుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి, అందుతున్న వైద్య సేవలు మరియు బాధితుల కోలుకుంటున్న తీరుపై చర్చించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఈ సందర్భంగా వైద్యులకు సూచించారు.ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంగాధర్, పృథ్వీరాజ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ రమణ గారు కలిసి ధైర్యం చెప్పారు. తాము అన్ని విధాలా అండగా ఉంటామని, అధైర్యపడవద్దని వారికి భరోసా ఇచ్చారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# నీటి సమస్యను పరిష్కరించండి

**వరంగల్ సిటి మే17 ప్రభాతవార్త**

వేసవి కాలంలో త్రాగునీరు అందించి వెంటనే సమస్య తీర్చాలని తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం డిమాండ్ చేశారు.అదివారం ఖిలా వరంగల్ పడమర కోట ప్రజలకు నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖిలా వరంగల్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కార్మిక నాయకుడు మైదం రవన్న మాట్లాడుతూ మహానగరం లో ప్రజలు త్రాగునీరు కు ఇబ్బందులు పడడం సిగ్గుచేటు అన్నారు.వరంగల్ ను రెండవ రాజదాని గా చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ప్రజలకు త్రాగునీరు అందివ్వక పోవడం విడ్డూరం అన్నారు.వరంగల్ కోట ప్రజలకు నీరు రాక చాలా రోజులు ఇబ్బందులు ఎదుర్కొన్న పట్టించుకోవడం లేదని వెల్లడించారు.కనీసం ఐదు రోజులకు ఒక్కసారి కూడా రావడం లేదని వాపోతున్నారని తెలిపారు.

# నవోదయ, కేంద్రీయ విద్యాలయాల కోసం బీజేపీ నిరసన

## ధోనీకెల నవీన్‌ను ఈడ్చుకెళ్లిన పోలీసులు..





**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త** జగిత్యాల జిల్లా కేంద్రంలో నవోదయ విద్యాలయం, కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేపట్టనున్న ధర్మదీక్ష పోరాటానికి మద్దతుగా బీజేపీ నాయకులు జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనీకెల నవీన్ చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని నవీన్‌ను బలవంతంగా ఈడ్చుకుంటూ వెళ్లిన ఘటన స్థానికంగా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రజా సమస్యలు, విద్యా సంస్థల సాధన కోసం నవీన్ ముందుండి పోరాటం చేయడం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. నూతనంగా బిజెపి పట్టణ అధ్యక్షుడిగా దోనికెల నవీన్ ను నియామకం చేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆశయాలకనుగుణంగా దూసుకెళ్తున్నాడు. పట్టణంలో బీజేపీని మరింత బలోపేతం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ధోనీకెల నవీన్ కృషి కీలకంగా మారనుందని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా పట్టణ సమస్యలపై పోరాడడంలో నవీన్ కృషి అభినందనీయమని పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గుల్ఫారం కల్తీ కల్లు అలవాటు ఉన్నవారు గల్ఫ్‌కు రావద్దు

## గుల్ఫారం కల్తీకల్లుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు రాజగౌడ్



**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం గుంజెల్లి గ్రామానికి చెందిన మునిగంటి రాజు కొద్ది నెలల క్రితం యూఏఈలోని అబుదాబికి ఓ క్లీనింగ్ కంపెనీలో ఉద్యోగం కోసం వెళ్లాడు. అక్కడికి వెళ్లిన అనంతరం ఆయన ఆరోగ్యం సహకరించకపోవడంతో కుటుంబ సభ్యులు సమస్యను ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి రాజు ఆరోగ్య పరిస్థితిని వివరించి, అతడిని స్వస్థలానికి పంపించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బత్తిని రాజాగౌడ్ ఆదివారం "ప్రభాత వార్త" మాట్లాడుతూ, "గుల్ఫారం" పేరుతో డైజోఫామ్, క్లోరోఫామ్, అల్ప్రాజోలామ్ వంటి మత్తు పదార్థాలు కలిపి తయారు చేస్తున్న కల్తీ తెల్లకల్లు ఆరోగ్యానికి తీవ్ర హానికరమని తెలిపారు. ఈ వ్యసనానికి బానిసైన వారు గల్ఫ్ దేశాలకు వెళ్లిన తర్వాత ఆ పదార్థం అందుబాటులో లేకపోవడంతో మానసిక అస్థిరతకు గురై విచిత్రంగా ప్రవర్తిస్తున్నారని, కొందరు కార్మికులు క్యాంపుల నుంచి అదృశ్యమవుతున్న ఘటనలు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి అలవాటు ఉన్నవారు కనీసం 8 నెలల ముందుగానే పూర్తిగా మానేసి, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుని ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందిన తర్వాత మాత్రమే గల్ఫ్‌కు రావాలని సూచించారు. ఒక్కసారిగా మానేయడం వల్ల వచ్చే "విత్‌డ్రాయల్" లక్షణాలు మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయని అన్నారు. వ్యసన నిర్మూలన కోసం తెలంగాణ ప్రభుత్వం డీఅడిక్షన్ కేంద్రాలు, హెల్ప్‌లైన్ సేవలను బలోపేతం చేయాలని, పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖలు గ్రామీణ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బత్తిని రాజాగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

# ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్



**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:** తెలంగాణలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఆదివారం స్థానిక విలేకరులతో తెలిపారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, తేమ పేరిట కోతలు, గన్నీ సంచుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని విమర్శించారు. మొక్కజొన్నకు కేంద్రం రూ.2400 మద్దతు ధర ప్రకటించినా రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, తేమ నిబంధనలు సడలించాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని సురభి నవీన్ కుమార్ హెచ్చరించారు.

# చిలమంతుల ఛత్రపతి గురూజీ కి ఘనంగా సన్మానం

**మెట్ పల్లి కల్చరల్, ప్రభాత వార్త:** పట్టణ వాస్తవ్యులు, మెట్టుపల్లి గీతా సత్సంగం వ్యవస్థాపకులు చీలమంతుల ఛత్రపతి గురూజీ కి శ్రీ మైసూరు పీఠాదీపతి పూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకొన్న సందర్భంగా మెట్టుపల్లి గీతా సత్సంగం సభ్యులు ఆయనను ఆదివారం ఘనంగా సన్మానం చేసి అభినందించారు .అనంత రం ఆయన మాట్లాడుతూ..ధ్యానం, భగవంతుని స్మరణ మించి ఏమి లేదని, ప్రతి ఒక్కరూ నేటి నుండి జరిగే భగవద్గీత క్లాసులకు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు .ఈకార్యక్రమంలో గీతా సత్సంగం సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడికి సన్మానం

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**



మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియామకం అయినా రైసుద్దీన్ కు పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేసుల సురేందర్ ఆదివారం తన నివాసంలో శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీని పట్టణంలో బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రైసుద్దీన్ కు సూచించారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాల సహకరిస్తామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో మైనార్టీలకు పెద్ద పీట వేయడం జువాడి బ్రదర్స్ కే క్రెడిట్ దక్కుతుందని సురేందర్ పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు రైసుద్దీన్ తనకు అన్ని విధాల అండగా ఉండాలని కేసుల సురేందర్ ను కోరగా... అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సహకరిస్తామన్నారు.

# మెట్‌పల్లి వార్త

# పలు దేవాలయాల్లో దొంగతనం

## బంగారు వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లిన వైనం



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్, వేములకుర్తి గ్రామాల్లోని దేవాలయాల్లో దొంగతనం జరిగినట్లు ఎస్సై నవీన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వేములకుర్తి, తిమ్మాపూర్ గ్రామాల్లో ఉన్న పెద్దమ్మ దేవాలయాల్లో గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి అందులో ఉన్న మూడు మాసాల బంగారు పుస్తెలు, వెండి ముక్కు పుల్ల, అలాగే వేములకుర్తి రామాలయం టెంపుల్ లో మూడు మాసాల బంగారం పుస్తెలు, తిమ్మాపురం గ్రామంలోని పెద్దమ్మ టెంపుల్ లో ఉండి పగలగొట్టి కొంత నగదు డబ్బులను విగ్రహం యొక్క రెండు మాసాల బంగారు ముక్కుపుల్లను ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకు వెళ్ళినట్లు వేముల గుర్తి గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ కోబాజీ లక్ష్మీ నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని క్లూస్ టీం పరిశీలించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ముందుకు..

## ప్రజల విశ్వాసానికి అనుగుణంగా అభివృద్ధి..

## బుగ్గారం మండలంలో మంత్రి అడ్లూరి పర్యటన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు..

**బుగ్గారం ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం రోజున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుగ్గారం మండలంలో పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని మంత్రి వివరించారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు. బుగ్గారం మండలం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి వివరించారు. ఇందులో భాగంగా చిన్నాపూర్ గ్రామంలో రూ. 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. గ్రామంలో మహిళా సంఘాల కొరకు ఇప్పటికే వివో భవనానికి శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. బుగ్గారం మండల కేంద్రంలోని సాంబశివుని ఆలయం వద్ద రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి మంత్రి శంకుస్థాపన చేశారు. వచ్చే శివరాత్రి లోపు కళ్యాణ మండప పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. బుగ్గారం జిల్లా పరిషత్ పాఠశాలలో రూ 20 లక్షలతో చేపట్టిన గ్రంథాలయ నూతన భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం యశ్వంత రావు పేట గ్రామంలో రూ. 37.45 లక్షలతో యశ్వంతరావుపేట పెద్ద చెరువు నుండి బొల్లి చెరువు ప్రాజెక్టు వెలుగొండ వరకు సాగునీటి కాలువ అత్యవసర పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. యశ్వంతరావు పేట ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. బుగ్గారం మండలం శేకల్ల గ్రామంలో రూ 16.10 లక్షలతో చేపట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, రూ. 10 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామ సర్పంచులు ,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల వార్త

# పూర్తి కానీ వడ్ల కాంటలు..గాఢ నిద్రలో కాంగ్రెస్ నేతలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండల కేంద్రములో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి ఆధ్వర్యములో ఆదివారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయలేక, రైతులను ఎండలో పడి గాపులు,కాపిస్తున్నారనీ వర్షాలతో రైతులు పడుతున్న ఇబ్బందులు కూడా పట్టించుకోకుండా ప్రభుత్వం గాఢ నిద్రలో ఉందని,క్వింటాలుకు రైతులనుండీ 5 కిలోల వడ్లను ప్రభుత్వం దోపిడీ చేస్తుందని అన్నారు.రైతుల విషయములో బిఆర్ఎస్ చేసిందే కాంగ్రెస్ చేస్తుందని వాపోయారు.ఐకేపీ కేంద్రాలలో నిలిచి ఉన్న ధాన్యాన్ని 3 రోజులలో కొనుగోలు చేయాలని,లేని యెడల భాజపా పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమములో ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి,ఉపాధ్యక్షులు తిరుపతి,మీసా స్వామి,శక్తి కేంద్ర ఇన్చార్జి మహేష్,స్వామి,వేణు గోపాల్,దీటి సత్తయ్య,చిగురు వెంకన్న,ఉప సర్పంచ్ నక్కల రాజు,ఏళ్లం,పు అనిల్,భానుతదితరులు పాల్గొన్నారు.

## యువజన, క్రీడా వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈ నెల 18 వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ నెల 18 నుంచి సోమవారం జిల్లాస్థాయిలో ఉదయం ఏడు గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2కే రన్ ప్రోగ్రాం జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఏ రాందాసు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అమ్మ నాగుల రామలక్ష్మి మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నాగుల రామలక్ష్మి భౌతికయానికి నివాళులు అర్పించి వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## విద్యార్థులకు క్రికెట్ కిట్ పంపిణీ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం కొలనూర్ లో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ వీరవేణి తిరుపతి యాదవ్ రూ. 5 వేల విలువగల క్రికెట్ కిట్టును విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా ర్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతా యన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులను, యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే కిట్టు లు అందచేజినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మనం ఏ స్థాయికి ఎదిగినా మూలాలను మర్చిపోకూడదు

సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



మనం ఏ స్థాయికి ఎదిగినా మన పుట్టిన గడ్డను, మన మూలాలను ఎప్పటికీ మర్చిపోకూడదు“ అని సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ అన్నారు. మహారాష్ట్రలోని భివండీలో పర్యటించిన ఆయనకు స్థానిక పద్మశాలి సంఘం, ఇతర అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ఘన సన్మానం కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భివండీ సమాజ ప్రతినిధులు మాట్లాడుతూ.. పద్మశాలి బిడ్డగా సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ లాంటి ఉన్నత స్థాయికి దార్ల సందీప్ ఎదగడం తమకెంతో సంతోషాన్ని, గర్వాన్ని కలిగించిందని కొనియాడారు. భివండీలో తనపై కురిపించిన ఈ అపారమైన ప్రేమ, ఆత్మీయ సన్మానం తన జీవితంలో ఎన్నటికీ మరిచిపోలేని జ్ఞాపకంగా నిలిచిపోతుందంటూ సందీప్ భావోద్వేగానికి లోనయ్యారు.ఈ ఆత్మీయ సత్కారానికి గానూ భివండీ అఖిల భారత పద్మశాలి సంఘం, బజరంగ్ దళ్, ఎస్డీవీ (ఎస్ డి వి ) ఫౌండేషన్ నిర్వాహకులకు, పద్మశాలి బంధువులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రవాసంలో ఉంటూ కూడా స్వగ్రామ బంధాలను గుండెల్లో పెట్టుకున్న భివండీ సమాజ పెద్దల నమ్మకాన్ని, ఆశీస్సులను ఎల్లప్పుడూ కాపాడుకుంటూ ప్రజాసేవలో ముందుకు కు సాగుతానని, వారి నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటానని దార్ల సందీప్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పల్లిమక్తలో బడిబాట

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా, కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో విద్యా వారోత్సవాల సందర్భంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జిన్న అనూష అనిల్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్,వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువకులు కలిసి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించారు. బడి ఈడు పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అందరినీ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ప్రభుత్వ పాఠశాలలో అందించే ఉచిత పుస్తకాలు, యూనిఫార్మ్స్, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యా యుల ద్వారా నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ సదవకాశాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు,నాయకులు యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు పురస్కారాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలం లోని రహీంఖాన్ పేట తెలంగాణ ఆదర్శ పాఠశాలలో చదివి పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆదివారం ప్రతిభా పురస్కారాలు అందించారు.ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రములో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభా పురస్కారాలు అందించారు.రాష్ట్రములో రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాల విద్యార్థిని మెడకొక్కుల హర్షిణి 588/600 మార్కులు సాధించి మొదటి స్థానం,రాష్ట్ర స్థాయిలోని ప్రభుత్వ పాఠశాలలలో 8 వ స్థానంలో నిలవడం గర్వకారణం అన్నారు.విద్యార్థిని మెడకొక్కుల హర్షిణికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కలెక్టర్ గరిమా అగ్రవాల్ చేతుల మీదుగా 10 వేల నగదుతో పాటు జ్ఞాపికను అందించారు.అంతే కాకుండా ఎఫ్ ఆర్ ఎస్ నమోదులో 90!! శాతం నమోదు ఐన మండల ఉపాధ్యాయుడు హరి కృష్ణారెడ్డిని అభినందించారు. ఘన విజయాన్ని అందించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ గంగాధర్, ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి,మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరుబయట నిద్రించే వారు జాగ్రత్తగా ఉండాలి

-ఎస్ఐ సిరిసిల్ల అశోక్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఆయా గ్రామాల్లో రాత్రిళ్ళు ఆరుబయట నిద్రించే మహిళలు,పురుషులు జాగ్రత్తగా ఉండాలని స్థానిక ఎస్ఐ అశోక్ తెలిపారు.ముఖ్యంగా మహిళలు బంగారు ఆభరణాలు మరియు విలువైన వస్తువులు ఫోన్ లు బయట పెట్టుకొని నిద్రించడం జరుగుతుందని, కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ఇటీవల మన చుట్టుపక్కల ప్రాంతంలో ఆరు బయట నిద్రించిన మహిళల మెడలో నుంచి బంగారు ఆభరణాలు దొంగలించిన కేసులు నమోదైనవన్నారు.అలాగే ఇంటి దర్వాజాలు తెరచి పడుకోవడం జరుగుతుందని, అలాగే విలువైన ఆభరణాలు సెల్ ఫోన్లు వస్తువులు బయట పెట్టుకోకూడదన్నారు.దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని కోరారు.అలాగే గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ప్రజలకు రక్షణగా ఉంటాయని సూచించారు.

## పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ చే సన్మానం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

పదవతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 565కు పైగా మార్కులు సాధించిన నామపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులను ఆదివారం కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమములో ప్రభుత్వ విఫ్ ఆదిశ్రీనివాస్,డిఇఓ జగన్ మోహన్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ కొండల్ రెడ్డి ,తల్లితండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నిబంధనల పేరుతో మొక్కజొన్న రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు

**-దావసంత సురేష్**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీ ౣపూర్ గ్రామంలోని రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ సాగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మక్కల కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని,లేనిపక్షంలో అకాల వర్షాల వల్ల రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో క్లస్టర్ స్థాయి అధికారుల నివేదికలతో కొనుగోళ్లు సజావుగా సాగేవని,కానీ ప్రస్తుతం ప్రణాళిక లోపం వల్ల కొనుగోళ్లు జాప్యం కావడం ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు.ముఖ్యంగా ఎకరానికి కేవలం 26 క్వింటాళ్ల పరిమితి విధించడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.వాస్తవానికి ఎకరానికి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుండగా,మిగిలిన పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నించారు. రైతులపై ఎలాంటి ఆంక్షలు లేకుండా పండిన ప్రతి గింజా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట నమోదు కోసం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సైతం సెలవు పెట్టి రావాల్సిన పరిస్థితి ఉందంటే సాంకేతిక ప్రక్రియ ఎంత భారంగా మారిందో



అర్థం చేసుకోవచ్చన్నారు.మౌలిక వసతుల కల్పనలో స్థానిక ప్రజాప్రతినిధులు,మంత్రులు విఫలమయ్యారని,బీట్ బజార్‌లో చినిగిపోయిన సంచులు ఇస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.ప్రజాప్రతినిధుల అండతో కొందరు దళారులు క్వింటాల్‌కు 300 రూపాయల వరకు కమిషన్లు వసూలు చేస్తూ రైతుల శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని,దళారీ వ్యవస్థను నిర్మూలించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత స్వామి రెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్,గుల్లపేట మాజీ సర్పంచ్ జక్కుల తిరుపతి,నాయకులు తిరుపతి స్వామి,శేఖర్ చంద్ర రెడ్డి,సంతోష్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ముందుకు..

**-పజల విశ్వాసానికి అనుగుణంగా అభివృద్ధి..**

**-బుగ్గారం మండలంలో మంత్రి అడ్లూరి పర్యటన**

**-పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

బుగ్గారం ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం లక్ష ్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం రోజున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుగ్గారం మండలంలో పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని మంత్రి వివరించారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు.బుగ్గారం మండలం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి వివరించారు. ఇందులో భాగంగా చిన్నాపూర్ గ్రామంలో రూ. 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. గ్రామంలో మహిళా సంఘాల కొరకు ఇప్పటికే వివో భవనానికి శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు.బుగ్గారం మండల కేంద్రంలోని సాంబశివుని ఆలయం వద్ద రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి మంత్రి శంకుస్థాపన చేశారు. వచ్చే శివరాత్రి లోపు కళ్యాణ మండప పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. బుగ్గారం జిల్లా పరిషత్ పాఠశాలలో రూ 20 లక్షలతో చేపట్టిన గ్రంథాలయ నూతన భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం యశ్వంత రావు పేట గ్రామంలో రూ. 37.45 లక్షలతో యశ్వంతరావుపేట పెద్ద చెరువు నుండి బొల్లి చెరువు ప్రాజెక్టు వెలుగొండ వరకు సాగునీటి కాలువ అత్యవసర పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. యశ్వంతరావు పేట ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. బుగ్గారం మండలం శేకల్ల గ్రామంలో రూ 16.10 లక్షలతో చేపట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, రూ. 10 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామ సర్పంచులు ,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం

**-గురువులకు సన్మానాలు గురువులతో ఆశీర్వచనాలు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




పాత జ్ఞాపకాల పల్లకిలో పూర్వ విద్యార్థులు సేదతీరారు.ముప్పై ఏళ్ల నాటి స్కూల్ ముచ్చట్లను గుర్తుచేసుకుంటూ ఆదివారం నిర్వహించిన 10వ తరగతి 1991-92 ఓల్డ్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత కోలాహలంగా సాగింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలోని ఓల్డ్ హైస్కూల్ ఆవరణ నుండి పూర్వ విద్యార్థులు బైక్ పై భారీ ర్యాలీగా బయలుదేరి,భూసి లక్ష్మీనారాయణ గార్డెన్‌కు చేరుకున్నారు.దశాబ్దాల క్రితం విడిపోయిన ప్రాణమిత్రులంతా ఒకచోట చేరిన వేళ ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. వృత్తి వ్యాపారాల్లో స్థిరపడి ఎక్కడెక్కడో ఉన్న మిత్రులంతా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని



యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు అశోక్ సుధాకర్ రావు,నారాయణరెడ్డి గంగాధర్ నర్సింగరావు,శంకరయ్యలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి,వారి పాదాలకు వందనం చేసి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలో విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పాటలు,నృత్యాలతో హోరెత్తించారు.చిన్ననాటి అల్లరి,స్కూల్ జ్ఞాపకాలు పంచుకుంటూ ఉత్సాహంగా గడిపారు.జీవితంలో ఎంతటి ఉన్నత స్థానాలకు చేరుకున్నా పాఠశాల నాటి మధుర స్మృతులు మరువలేనివని వారు కొనియాడారు.ఈ అపూర్వ సమ్మేళనంలో 199192 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

# విద్యా వారోత్సవాలలో భాగస్వామ్యమైన బీర్ పూర్ మండలం

**-ఉత్తమ విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం**

బీర్ పూర్ ప్రభాత వార్త.





తెలంగాణ ప్రభుత్వ 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా గత వారం రోజులుగా నిర్వహిస్తున్న "విద్యా వారోత్సవాలు" జగిత్యాలలో నిర్వహించగా బీర్పూర్ మండలానికి చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో బాగస్వామ్యమైనట్టు తెలిపారు. ఆదివారం రోజు తో విద్యా వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయనీ రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఇ. నవీన్ నికోలస్ ఆదేశాల మేరకు, ఉత్సవాల ముగింపు రోజున విద్యాశాఖ ఆధ్వర్యంలో "విద్యా విజయోత్సవం" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాగా మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మరియు జగిత్యాల ఎమ్మెల్యే శ్రీ సంజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారనీ తెలిపారు. ఈ సందర్భంగా బీర్ పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు మరియు విద్యాబోధన, పాఠశాల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు, అధికారులకు వారి చేతుల మీదుగా ప్రత్యేక మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారనీ మండల విద్యాధికారి ఎంఈఓ నాగ భూషణం తెలియజేశారు.పాఠశాల నిర్వహణ, ముఖ గుర్తింపు వ్యవస్థ (ఎఫ్. ఆర్. ఎస్) ద్వారా అత్యధిక హాజరు శాతం నమోదు చేయడంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ప్రభుత్వ పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించింది కృషి చేసినరసింహులపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీర్పూర్ మండల విద్యాధికారి నాగభూషణం మరియు కొల్వాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య రాజ్ లను మంత్రి వర్యులు చేతుల మీదగా ఘనంగా సన్మానించి మేమంటో సర్టిఫికెట్ తో బహుకరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండలానికి చెందిన, ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యాయులు మధుసూదన్, గోవర్ధన్, ఆనంద్, మంజుల విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, విద్యా వారోత్సవాల ముగింపు వేడుకలను విజయవంతం చేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా డిసిసి కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన ఎలువక రాజేశ్వరి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా డిసిసి కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్ ఆదివారం పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రాజేశ్వరి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాంసాని సంతోష్ ఉన్నారు.



# కరీంనగర్ వార్త

## సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర అనిర్వచనీయం

### అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకడే

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఘనంగా నిర్వహించబడుతున్న ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ - విద్యా విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి,ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఘన సన్మానం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్,జిల్లా విద్యాధికారి అశ్విని తానాజి వాకడే మాట్లాడుతూ,విద్యార్థుల విజయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానం అత్యంత గొప్పదని,విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఉన్నత లక్ష్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివన్నారు. పదవ తరగతి,ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శప్రాయులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని, విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గు చూపిన తల్లిదండ్రులు, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల వైపు ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు విద్య, క్రీడలు, సాంకేతిక రంగాలతో పాటు వివిధ పోటీ పరీక్షల్లోనూ ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని చెప్పారు. ప్రభుత్వ విద్యార్థులు సాధిస్తున్న విజయాలు విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులకు నిదర్శనమని, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమానికి నంది శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ఆర్డీఓ మహేశ్వర్, విద్యాశాఖ ఏడి మాధవి, సెక్టోరల్ అధికారులు మిల్కురి శ్రీనివాస్ , అశోక్ రెడ్డి దాసి శ్రీనివాస్ ఉమారాణి మహేందర్, రవీందర్, డిసిఇబి కార్యదర్శి భగవంతయ్య, ఎంఈఓ లు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రతిపాదనల పై క్షేత్ర స్థాయి పరిశీలన

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా ఆదివారం రోజు " అర్బన్ చాలేంజ్ ఫండ్ " స్కీం అధికారి నగరంలో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. నగర సమగ్ర అభివృద్ధి నేపథ్యంలో విలీన గ్రామాల డివిజన్లైన రేకుర్తి, తీగలగుట్టపల్లి, ఆరెపల్లి, సీతారాంపూర్ తదితర ప్రాంతాలను సందర్శించారు. సంబంధిత ప్రాంతాల అభివృద్ధి నేపథ్యంలో స్థానిక రోడ్లు, అంతర్గత డ్రైనేజీ లు, వరద నీటి కాలువలు, స్కైవాక్ నిర్మాణ ప్రదేశాలను స్వయంగా తనిఖీ చేసి పరశీలించారు. వర్షాకాలంలో తలెత్తే వరద సమస్యలు, మురుగు నీటి పారుదల ఇబ్బందులను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగరంలోని డంపింగ్ యార్డును సందర్శించి పరిశీలించారు. అర్బన్ చాలేంజ్ ఫండ్ పథకంలో ప్రతిపాదించిన ప్రాజెక్టుల వారిగా నగరంలో క్షేత్ర స్థాయిలో వాటి స్థితిగతులను తనిఖీ చేసి పరిశీలించారు. కేంద్ర అధికారి పర్యటన సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు కేంద్ర బృందానికి ప్రతిపాదనలపై సమగ్ర వివరాలను అందించారు. ట్రాఫిక్ నియంత్రణ, పాదచారుల భద్రత కోసం మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, లోతట్టు ప్రాంతాలలో వరద ముంపును నివారించేందుకు డ్రైనేజీల పునరుద్ధరణ, నూతన కాలువల నిర్మాణంకు సంబంధించిన ప్రాజెక్టుల ప్రతిపాదనల పై క్షేత్ర స్థాయిలో పరిశీలిన చేశారు. ఈ పర్యటనలో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈ దేవేంధర్, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మానకొండూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం ..

### పార్టీకి కార్యకర్తలే బలం.

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి

*మానకొండూర్, ప్రభాతవార్త:*

రాబోయే ఎన్నికల్లో జెడ్పిటిసి, ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, మానకొండూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని టి పి సి సి ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ పథకాలు ధనికులకు మాత్రమే లబ్ధి చెందేవని, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరుపేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు మాత్రమే ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కార్యకర్తలు ఇంటింటా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధ్వాన్నంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట కు కట్టుబడి 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తున్నదన్నారు. మానకొండూరు మండలంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు. రాబోయే జెడ్పిటిసి ఎంపీపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధికమే ఎవరితో గెలిపించి మానకొండ గడ్డపై మూడు రంగుల జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ మండల అధ్యక్షుడు రవీంద్ర చారి కాంగ్రెస్ పార్టీ కోసం ఏడేళ్లపాటు ఎంతో కృషి చేశారని, అలాగే రవీంద్ర చారి కృషివల్లే తాను ఎమ్మెల్యేగా గెలిచానని నా గెలుపుకు సహకరించిన ప్రతి కార్యకర్తను మర్చిపోను అన్నారు. కార్యకర్తలు స్ఫూర్తిని నింపుతూ పార్టీని విజయతీరాలకు చేర్చడంలో రవీంద్ర చారి సక్సెస్ అయ్యారని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యకర్తల కష్టంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అలాంటి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సి న బాధ్యత పార్టీ శ్రేణుల పైననే ఉందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. రవీంద్ర చారికి ఇచ్చిన మాదిరిగానే నూతన మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డికి కూడా సహకారం, తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కార్యకర్తలను కోరారు. నూతన అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన పదవిని బాధ్యతతో నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, సర్పంచులు ఎడ్ల సత్యనారాయణ, బుర్ర శ్రీధర్ గౌడ్, మీస సత్యనారాయణ, పాకాల వందన రెడ్డి, అక్షయ శ్రీనివాస్, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి, బండి మల్లేశం,రామిడి తిరుపతి,రెవిల్లి రాజలింగం, జీడీ శ్యాం, అనిల్ గౌడ్, సదానందం, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, తమిశెట్టి రాజేష్,బోలబత్తుల ఆంజనేయులు, కానిగంటి రమేష్, రత్నాకర్, వంగల మధు, ఎనగంటి శ్రీకాంత్, బుర్ర శ్రీకాంత్, హరీష్, బొల్ల మురళీధర్, ముక్కెర సతీష్ కుమార్,కనకం కుమార్, కనకం అశోక్, బండెల మహేందర్, సహదేవ్, చలి కంటి సంపత్, చలిగంటి ఓదెలు, నల్లగొండ రాములు, ఎర్రల కవిత, ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, కొండ్ర సురేష్, కనకం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ జిల్లా టాపర్ కు సన్మానం

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

రాష్ట్ర ప్రభుత్వము, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల ముగింపు సమావేశం ఆదివారం జిల్లా



కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల్లో చిగురుమామిడి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో 465/470 సాధించి జిల్లాలోనే టాపర్ గా నిలిచిన ఆవేటి కీర్తనను శాలువా, ప్రశంసా పత్రం,మెడల్ తో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య ప్రాముఖ్యత, తెలంగాణ ప్రభుత్వము విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వి ఆంజనేయరావు మాట్లాడుతూ పదవ తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలో అడ్మిషన్ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ శర్మ, అధ్యాపకులు గోవర్ధన్, అనిత స్టూడెంట్స్ కౌన్సిలర్ విద్యార్థులు తల్లిదండ్రులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోచంపల్లి విద్యార్థులకు నగదు పురస్కారం

*మానకొండూర్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల్లో ముగింపు కార్యక్రమం ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలు విచ్చేసినా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, డిప్యూటీ మేయర్ సునీల్ రావు చేతుల మీదుగ పదవ తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయి లో అత్యుత్తమ మార్కులు 576 సాధించిన మానకొండూర్ మండలం పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని కొత్తకొండ శ్రీజ రూ. పదివేలు నగదు పురస్కారం, ప్రశంషా పత్రం, అలాగే ఇంటర్ బైపీసీ లో 986 అత్యుత్తమ మార్కులు సాధించిన రక్షి త రూ.5000 నగదు పురస్కారం, ప్రశంస పత్రంను అందచేశారు. .అదేవిదంగా పదవ తరగతి ఫలితల్లో 100 శాతం ఉత్తిర్ణత సాధించిన సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఉపాధ్యాయులు లను వారు అభినందించి, ప్రశంస పత్రం అందజేశారు.

## నేటి నుండి వివోఏల సంఘటిత పోరాటం

*మానకొండూర్, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ వివోఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐకెపి వివోఏ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సోమవారం యూనియన్ అధ్యక్షురాలు ఎరుకల పద్మ ఆధ్వర్యంలో మండలంలోని ఐకెపి వివోఏలు సంఘటిత పోరాటానికి సిద్ధమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం వివోఏల శ్రమను దోపిడికి గురి చేస్తుందని,సెర్ప్ పరిధిలో 20 ఏళ్లుగా పనిచేస్తున్న 18 వేల మంది వివోఏలకు కేవలం 5 వేల రూపాయల వేతనం ఇచ్చి ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటోందని, వివోఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 20 వేల రూపాయలు అమలు చేయాలని, 58 జీవోను తక్షణమే రద్దు చేసి, పిఎఫ్, ఇఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించడంతో పాటు అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్న ప్రధాన డిమాండ్లతో, తమ హక్కులు సమస్యల పరిష్కార సాధనకై నిరవధిక సమ్మె చేయనున్నారని పద్మ తెలిపారు.

# పూర్వ విద్యార్థుల కలయిక పై... సర్పంచ్ భర్త అలక.....

**-- నన్నే పిలవరా... మీ కార్యక్రమం ఎలా జరుగుతుందో చూస్తా.....**

**-- రాత్రికి రాత్రే పాఠశాలకు తాళం వేసిన వైనం...**

**-- జ్ఞాపకాల వేడుకకు... అడ్డుగోడగా సర్పంచ్ భర్త రాజశేఖర్**

సైదాపూర్, ప్రభాత వార్త:

పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సర్పంచ్ భర్తను ఆహ్వానించలేదని కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారో చూస్తానని జ్ఞాపకాల వేడుకకు అడ్డుగోడగా నిలిచాడు. పూర్వ విద్యార్థులు పాఠశాలలో శనివారం రాత్రి ఏర్పాట్లు చేసుకొని ఇంటికి వెళ్లగా గమనించిన ఓ సర్పంచి భర్త...! తనను ఆహ్వానించకుండానే సమ్మేళనం ఎలా చేసుకుంటారని రాత్రికి రాత్రే తాళం




తెప్పించి పాఠశాల ప్రధాన గేటుకు తాళం వేసిన సంఘటన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. 1986 -87 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం దుద్దెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. శనివారం రాత్రి పాఠశాల ఆవరణంలో క్లీన్ చేయించి టెంటు, స్టేజి ఏర్పాటు చేసుకొని ఇంటికి వెళ్లగా దీనిని గమనించిన దుద్దెనపల్లి గ్రామ సర్పంచ్ ఉడిగే విజయ భర్త రాజశేఖర్ పాఠశాలలో జరిగే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి తనకు ఆహ్వానం లేకుండా పాఠశాలలో సమ్మేళనాన్ని ఎలా నిర్వహిస్తారు అనే అధికార అహంకారంతో పాఠశాల ప్రధాన గేటుకు తాళం వేసి కరీంనగర్ కు వెళ్లినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం పూర్వ విద్యార్థులు వంటకు సంబంధించిన సామాగ్రిని తీసుకొని పాఠశాలకు వెళ్లేసరికి ప్రధాన గేటుకు తాళం వేసి ఉండడంతో పూర్వ విద్యార్థులు అవాక్కయ్యారు. పాఠశాలకు తాళం ఎవరు వేశారని ఆరా తీయగా స్థానిక సర్పంచ్ భర్త రాజశేఖర్ తనను ఆహ్వానించలేదని అలకతో పాఠశాల ప్రధాన గేటుకు తాళం వేసినట్లు తెలియడంతో స్థానిక ఉప సర్పంచ్ కొమ్ముల రాజు పాలకవర్గ సభ్యులను పూర్వ విద్యార్థులు పిలిపించి సర్పంచ్ భర్త చేసిన నిర్వాహకం చూపించడంతో ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు సర్పంచ్ తో మాట్లాడి ప్రధాన గేటు తాళం తీయటంతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాట్ల పనిలో నిమగ్నమయ్యారు

# జమ్మికుంట రూరల్ సీఐ ని సన్మానించిన ఆలయ ఫౌండేషన్ వాలంటీర్లు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

సాధారణ బదిలీల్లో బాగంగా జమ్మికుంట రూరల్ సీఐగా బదిలీపై



వచ్చిన పులి వెంకట్ ని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, ఆలే ఫౌండేషన్ వాలంటీర్లు జమ్మికుంట పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆలయఫౌండేషన్ వాలీంటర్లు మదిరెశ్రీనివాస్, శ్రీనివాస్ రావు, ఎగ్గేటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మండల వాసులకు అరుదైన గౌరవం.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము మల్లారెడ్డిపల్లి లో అమ్మ ఫౌండేషన్



వ్యవస్థాపకుడకిక్ గోనెల సమ్మయ్య,ఆ ఫౌండేషన్ ద్వారా రెండు సంవత్స రాలుగా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గాను వారిని గుర్తించి ఆదివారం లీడ్ ఫౌండేషన్ నర్సంపేట వారు 20 వ వార్సికోత్సవం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోనెల సమ్మన్న ముదిరాజ్, సభ్యుడు దరిపెల్లి మురళి లను నర్సంపేట పట్టణములో లీడ్ ఫౌండేషన్ నిర్వాహకులు కాసుల శోభారాణి,రవికుమారులు ఘనంగా సత్కరించి,అభినందించారు.

# హుజూరాబాద్ వార్త

# కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ను పరామర్శించిన కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్



తల్లి మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారము జమ్మికుంట పట్టణంలోని ఒగ్గు రమేష్ ఇంట్లో కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ను పరామర్శించారు.మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు . రమేష్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఏసిపి ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి ,ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మానేరు వాగు లో ఈత కొలను తవ్వించిన సర్పంచ్.

వీణవంక,ప్రభాతవార్త:

వీణ వంక మండలం మల్లారెడ్డి పల్లి మానేరు వాగులో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చిన్నపిల్లలు ఈత నేర్చుకోవడంతో పాటు వేసవి వేడికి స్నానాలు ఆచరించడానికి ఈత కొలను ను గ్రామ పంచాయతీ పాలక వర్గం తీర్మానంతో తవ్వించినట్లు ఆదివారం గ్రామ సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఆర్షం శ్రీనివాస్ లు తెలిపారు.ఈ కొలను కు చుట్టూ ప్రక్కల గ్రామాలైన చల్లూరు, దేసాయి పల్లితో పాటు మానేరు అవతలి పక్క



గ్రామమైన కనగర్తి గ్రామాల నుండి తల్లితండ్రులతో చిన్నపిల్లలు ఈత నేర్చుకోవదానికి వస్తున్నారని,దీంతో తాకిడి పెరిగి పర్యాటక కేంద్రంగా తలపిస్తోందని వివరించారు..ఈ కొలను ఏర్పాటు చేయడం పట్ల గ్రామ స్తులతో పాటు చుట్టు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# టెన్త్ టాపర్ కు.... నగదుతో పాటు సత్కరణ.

వీణవంక, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన విద్యా వారోత్సవాల విజయోత్స సభలో వీణవంక మండలము చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎలకపల్లీ విష్ణు 10 వ తరగతి లో జిల్లా స్థాయి లో ప్రథమ స్థానములో నిలిచినందున అడిషనల్ కలెక్టర్ జిల్లా విద్యాధికారి నీ అశ్విని తానాజీ వాక్డే , వైస్ మేయర్ సునీల్ రావు,వీణవంక మండల విద్యాధికారి ఎస్ శోభా రాణి లతో పాటు ఇతర అధికారులు అతనిని సత్కరించి ,10 వేలు నగదును అందించారు.



# రోడ్లపై ధాన్యం ఆరబోతతో నెత్తురోడుతున్న జమ్మికుంట - కరీంనగర్ రహదారి

## - పది రోజుల్లో నలుగురు బలి...!

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జమ్మికుంట నుండి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం వాహనదారులకు మృత్యుపాశంగా మారింది. రైతులు తమ పంట చేతికొచ్చిన తరుణంలో వడ్లు, మొక్కజొన్నలను రోడ్లపైనే ఆరబోస్తుండటంతో వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గడిచిన కేవలం పది రోజుల వ్యవధిలోనే ఈ రహదారిపై జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబాలను పోషించే యజమానులే మృత్యువాత పడటంతో ఆయా కుటుంబాలు వీధిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

**-- వన్‌వే రోడ్డుతో పెరుగుతున్న ముప్పు....**

ముఖ్యంగా జమ్మికుంట నుండి రంగమ్మపల్లె, బేతిగల్, జగ్గయ్యపల్లె, నర్సింగాపూర్, వీణవంక మీదుగా వెళ్లే రహదారిని వన్‌వే చేయడం, దానికి తోడు రోడ్డుపైనే ధాన్యం కుప్పలు పోయడంతో వాహనదారులు తీవ్ర అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు.

**-- అధికారుల నిర్లక్ష్యం పై ఆగ్రహం... కలెక్టరేట్ ముట్టడి హెచ్చరిక...**

ఈ ఘోరాలపై ప్రజా శివసేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోళ్ల స్వామి తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ తో పాటు హుజూరాబాద్ ఏసిపి, రూరల్ సిఐ, జమ్మికుంట సిఐలు వెంటనే స్పందించి రోడ్లపై ధాన్యం ఆరబోయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన చేతులు జోడించి వేడుకున్నారు. ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున వెంటనే ఎక్స్‌గ్రేషియా (ఆర్థిక సహాయం) ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు ఇప్పటికైనా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండా, ప్రజా ప్రాణాలను కాపాడాలని, లేనిపక్షంలో బాధితులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని బోళ్ల స్వామి హెచ్చరించారు. ప్రజలు బాగుంటేనే మనం బాగుంటాం, వారిని కాపాడాల్సిన బాధ్యత అధికారులదే అని ఆయన స్పష్టం చేశారు.

# హుజురాబాద్ రూరల్ సిఐ శ్రీనివాస్ కు సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ రూరల్ నూతన సిఐ వీరబత్తిని శ్రీనివాస్ ను బిసి జేఏసి నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో హుజురాబాద్ టౌన్ సిఐ గా పని చేసి మంచి పేరు పొందిన శ్రీనివాస్ తిరిగి రూరల్ సిఐగా రావడం సంతోషదాయకమని అన్నారు. చట్ట పరిధిలో అందరికి న్యాయం చేస్తారని పేరు ఉండడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వన్నాల శివాజీ, మాజీ సర్పంచులు తొగరు బిక్షపతి, బింగి కరుణాకర్, బిసి నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, కిరణ్ గౌడ్, శ్రీనివాస్, సాగర్, బిక్షపతి, లక్షణమూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**ఘనంగా విద్యా వారోత్సవాల కార్యక్రమం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఆదివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో లిప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసిలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూలి ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకున్న 98 మందికి పైగా విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో రిన్నోవేషన్ పనులు, టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, చిన్నపాటి మరమ్మత్తులు వంటి అభివృద్ధి



పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి పూర్తి చేశారని అన్నారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూలి గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానిస్తూ, వారికి రూ.10 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవసారి టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక బొంకూరి శంకర్ నాయకత్వానికి నిదర్శనం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**బొంకూరి శంకర్‌కు మంత్రి ఆత్మీయ సన్మానం, శుభాకాంక్షలు**

**ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



నాలుగవసారి టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులుగా బొంకూరి శంకర్ ఏకగ్రీవ ఎన్నిక కావడం ఆయన నాయకత్వానికి నిదర్శనమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొనియాడారు. ఆదివారం పెద్దపల్లిలో నాలుగవసారి టిఎన్జీఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన విశేష ఉద్యోగాదరణ పొందిన బొంకూరి శంకర్‌ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆత్మీయంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ స్థాయి నుండి ప్రజల దాకా సమర్థవంతంగా చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన ధ్యేయమని, ఆ బాధ్యతను ఎంతో నిబద్ధతతో నిర్వహిస్తున్న ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు. టిఎన్జీఓ సంఘాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న బొంకూరి శంకర్ ఉద్యోగుల విశ్వాసాన్ని సంపాదించుకుని మరోసారి బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి చేరేలా ప్రతి ఉద్యోగి మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యమై ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల ఫలితాలపై విస్తృత ప్రచారం చేయాలి

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు**

**మెరుగైన మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులకు సన్మానం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి 10వ తరగతి మరియు ఇంటర్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానించి, వారికి 10000 రూపాయల చొప్పున నగదు బహుమతి చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు ధీటుగా రాణిస్తున్నాయని, 10వ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులు 98 మందికి పైగా 550కు పైగా మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు కల్పించి ఆధునీకరణ పనులు పూర్తి



చేశామన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలోనే కాకుండా మిగిలిన 5 గ్రామీణ మండలాల్లో 138 మందికి పైగా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని, మండలాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సన్మానించాలని పిలుపునిచ్చారు. ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా పేరెంట్స్ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఇంటర్ చదివే దశలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో కాంక్రీట్ బెడ్ వర్క్ ప్రారంభం

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రాంగణంలో కాంక్రీట్ బెడ్ వర్క్ ని గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తొగరు శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రాంగణంలో కాంక్రీట్ బెడ్ వేయడానికి గాను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు 5 లక్షల నుండి 7 లక్షల వరకు అడ్వాన్స్ వర్క్ చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ పనిని గ్రామ కాంగ్రెస్ నాయకులు,గౌడ కులస్తుల కోరిక మేరకు మంజూరు చేయించారు.ఈ నెల 24 నుండి 27 వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం ఉంది.ఈ పని పూర్తి అయితే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుంది.ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు కి గ్రామపంచాయితీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ సందర్భంగా గౌడ సంఘము అధ్యక్షులు పల్లె రాములు,ఉపాధ్యక్షులు సీనియర్ వార్డు సభ్యులు తీగల అశోక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గౌడ కులానికి చేసిన ఈ సహాయాన్ని మర్చిపోమని,అలాగే అసంపూర్ణంగా ఉన్న గౌడ కమ్యూనిటీ హాల్ కీ కూడా నిధులు కేటాయించాలని గౌడ సంఘము తరపున విన్నవించుకుంటున్నామని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల కనుకయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,వార్డు సభ్యులు పెసరు లచ్చయ్య,కల్లెపెల్లి పోచలు,కల్లెపెల్లి స్వామి,బుర్ర మహేష్,రంగు రాజ్ కుమార్,గౌడ సంఘము డైరెక్టర్స్ పనుగట్ల కనుకయ్య,ఉయ్యాలా శ్రీనివాస్,బత్తిని సత్తయ్య,సింగిల్ విండో డైరెక్టర్ ఉయ్యాల వెంకటేశం,మాజీ సర్పంచ్ కంకణాల జ్యోతిబస్,కాంగ్రెస్ నాయకులు బుర్ర నర్సయ్య,చెరుకు కనుకయ్య,పెసరు స్వామి,గుండు నరేష్,ఉయ్యాల పర్శరాములు, గుండు మహేష్ గుండు పర్శరాములు,గడ్డమీది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల కొరకు రైతు గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలి

**-వ్యవసాయ అధికారి భాస్కర్**

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల రైతులు తప్పకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు లేదా అందుబాటులోని మీ సేవ కేంద్రాల్లో రైతు గుర్తింపు కార్డ్ (ఫార్మర్ రిజిస్ట్రీ) నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వ పథకాలు పొందాలంటే తప్పకుండా రైతు గుర్తింపు కార్డ్ ( ఫార్మర్ రిజిస్ట్రీ) నమోదు చేసుకోవాలి అని అన్నారు సంబంధిత రైతు వేదికల్లో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు లేదా అందుబాటు లో ఉన్న మీ సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు దూర ప్రాంతాల్లో ఉన్న రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి కి ఫోన్ కాల్ ద్వారా ఓటిపి చెప్పిన కూడా నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. రెవెన్యూ గ్రామాల వారిగా ఇంకా నమోదు చేసుకొని రైతుల సంఖ్య.గూడెం 60,గుంపుల 94,ఇందుర్తి 40,కనగర్తి 409,కొలనూర్ 510,కోమీర 182,మడక 201,నంనపల్లి 172,ఓదెల 524,పోత్కపల్లి 263,శానగొండ 176. నమోదు చేసుకోలేని రైతులకు ప్రభుత్వ పథకాలు అందడంలో ఇబ్బందులు వస్తాయని గడువు తేదీ ముగుస్తుంది కాబట్టి నమోదు చేసుకోని రైతులు వెంటనే నమోదు చేసుకోవాలని ఏవో భాస్కర్ కోరారు

## లక్ష్మీ నర్సింహా స్వామి హుండీ లెక్కింపు

**మంగపేట మే15, ప్రభాతవార్త.** శ్రీహేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానంకు భక్తులు వేసిన కానుకలను శుక్రవారం లెక్కింపు చేశారు. కానుకలు పెద్దఎత్తున వచ్చాయి. మంగపేట మండలం లోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నర్సింహా స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఏర్పాటు చేసిన హుండీలను ఆలయ కమిటీ వారు శుక్రవారం లెక్కింపు ప్రారంభించారు. భక్తులు సమర్పించాన కానుకలు మొక్కుబడి హుండీలు మొత్తం 15.ముందుగా ఏర్పాటు చేసిన హుండీలు9బ్రహ్మోత్సవాల సమయం లో ఏర్పాటు చేసిన హుండీలు 6ఈ యొక్క 15హుండీలను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఏం.వీరస్వామి. దేవదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులుగా కురవి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్ సత్యనారాయణ సమక్షంలో విప్పి లెక్కింపు చేయగా రూపాయలు 9.22.224. ఆదాయం సమకూరింది. ఈకార్యక్రమంలో దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్ కమిటీ సభ్యులు దేవస్థానం అర్చకులు. సిబ్బంది. పోలీస్ సిబ్బంది. గ్రామస్తుల శ్రీవారి సేవబృందం మణుగూరు వారు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## ఎమ్మెల్యే సత్యం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేకనే మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు

మల్యాల/ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభ్నుత్వ చేపడుతున్న సంక్షేమ పథకాలు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాదరణ చూసి ఓర్వలేకనే చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ తట్టుకోలేక తప్పుడు విమర్శలు చేస్తున్నారని మల్యాల మండలం ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు కౌంటర్ ఇచ్చారు, ఆదివారం మల్యాల లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ హయాంలో కొండగట్టు దేవస్థానం అభివృద్ధికి ఒక్కరూపాయి కూడా నిధులు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగే అభివృద్ధిని చూసి మాజీ ఎమ్మెల్యే లేనిపోని విమర్శలు చేయడం సరికాదన్నారు, మీ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పేరు మీద చెరువు



మట్టిని అమ్ముకున్నది మీరు కాదా? మీ హయాంలో ఏ పనికి కమిషన్ తీసుకో లేదో ప్రజలకు జవాబు చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు, అవినీతి చేయలేదని కొండగట్టు అంజన్న సాక్షి గా ప్రమాణం చేస్తానని కనీసం కొండ గట్టు వైపు కన్నెత్తి చూడలేదని, మల్యాల లో జగ్గనిఒర్రె వల్ల ప్రజల ఎదుర్కొంటున్న సమస్య పైఎన్నికల సందర్భంగా హామీల ఇచ్చిన వాగ్దానం మేరకు రూ ,2 కోట్ల 46 లక్షలతో పనులు ప్రారంభిస్తే ఓర్వ లేక విమర్శలు చేస్తున్నారని, చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే సత్యంపై మరోసారి నోరు జారితే ఊరుకునేది లేదని వారు ఘాటుగా హెచ్చరించారు, సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, సింగిల్ గా ఉండ చైర్మన్ రాంలింగారెడ్డి, ఏఎంసి చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి, శనిగరపు తిరుపతి, మండలంలోని కాంగ్రెస్ సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు,

## రాష్ట్ర స్థాయిలో భూపతిపూర్ కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

**స్టేట్ ర్యాంకర్ సౌమ్యకు రూ.25 వేల నగదు బహుమతి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



మండలం లోని భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థిని బట్టు సౌమ్య ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచింది. ఇటీవల వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఎంసీహెచ్ఆర్డీ కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి విద్యా విజయోత్సవాల్లో ఆమెను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, కాలేజ్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన చేతుల మీదుగా సౌమ్యకు రూ. 25 వేల నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు అభినందనలు తెలిపారు. అలాగే కేజీబీవీకి చెందిన ఎస్. కవిత సీఆర్టీ (ఇంగ్లీష్) 100 శాతం ఎఫ్ఆర్ఎస్ (హాజరు) నమోదు చేసినందుకు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం. స్వప్న మాట్లాడుతూ సౌమ్య సాధించిన రాష్ట్ర స్థాయి ర్యాంకు పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషి, విద్యార్థినుల పట్టుదలతో ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. సౌమ్యను ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.

## కోనరావుపేట మండల ఉపసర్పంచుల ఫోరం ఎన్ని అధ్యక్షునిగా లంబరాజు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా లంబరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండలంలోని 28 గ్రామాల ఉపసర్పంచులందరూ కలిసి మండల స్థాయి ఉపసర్పంచుల ఫోరం ను ఏర్పాటు చేసి, అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లంబ రాజు (నిజామాబాద్) ఉపాధ్యక్షులుగా గంగారాం సంపత్ (వట్టిమల్ల)ప్రధాన కార్యదర్శి గా తిక్కల నవీన్ (బావుసాయిపేట)లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పూర్ణ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయా గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పాలన

**ఆరు గ్యారంటీలు ఎక్కడ..?**

**కమిషన్ల కోసమే అభివృద్ధి పనులు**

**బీఆర్ఎస్ నాయకులు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సుర శ్యామ్, తిప్పారపు దయాకర్, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, హనుమాల బాపూరావు మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు పూర్తిగా మరిచిపోయిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కేవలం మాటలకే పరిమితమైందన్నారు. రైతులు యూరియా కోసం గంటల తరబడి క్యూల్లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని సరైన గ్రేడ్ ప్రకారం కొనుగోలు చేయకుండా కామన్ రకంగా చూపిస్తూ నష్టపరుస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ యార్డుల్లో పైరవీలు చేసుకున్న వారి ధాన్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారని, సామాన్య రైతులు రోజుల తరబడి నిరీక్షి ంచాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కేవలం కమిషన్ల కోసమే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజలకు ఉపయోగపడేలా ఒక్క పనిని కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసినప్పటికీ రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలకు ధ్రువీకరణ పత్రాలు అందించి చేతులు దులుపుకుందని విమర్శించారు. రైతులు, యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## జూలపల్లి పంచాయతీ కార్యదర్శి పై ఉపసర్పంచ్ ల సంఘం పిర్యాదు

జూలపల్లి,ప్రభాతవార్త:

జులపల్లి మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆనంతుల లచ్చయ్య పై జూలపల్లి ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే కొప్పుల మహేష్ తెలిపిన ప్రకారం పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య మా చరవాణి ద్వారా జరిగే సంభాషణలు రికార్డు చేసి అవి కొంత మందికి పంపి వాట్సాప్ గ్రూప్స్ లో పెట్టించి నన్ను తీవ్ర మనోవేదనకు గురిచేసి నా పరువు ప్రతిష్టలకు భంగం కలిగేలా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. కావున చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతూ ఇతరుల మనోభావాలను దెబ్బతీస ్తున్న పంచాయతీ కార్యదర్శి పై చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ మండల ఉపసర్పంచ్ లు ధావు సంపత్ రెడ్డి,దాడి మనోహర్, ఆవుల శ్రీనివాస్,మొగురం రాజేష్, పర్లపెల్లి రవి,మల్లేష్ లు ఉన్నారు.

## బిజెపి నాయకుడు గుండ రామకృష్ణ మరణం పార్టీకి తీరని లోటు

చొప్పదండి,ప్రభాతవార్త:



బిజెపి పార్టీ సామాజిక కార్యకర్త, పార్టీ నాయకుడు గుండ రామకృష్ణ రెడ్డి గుండె పోటుతో మరణించడం పట్ల బిజెపి పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ లుతెలిపారు. గత దశబ్ది కాలంగా సోషల్ మీడియా ద్వారా నిత్యం భారతీయ జనతా పార్టీ కోసం పనిచేస్తూ, ఆయన ప్రధాని నరేంద్ర మోడీ మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్టీ కోసం చురుకుగా పనిచేశారు. వారి అకాల మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.

## కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నికపై అభిప్రాయ సేకరణ

చొప్పదండి,ప్రభాతవార్త:

నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నిక నిమిత్తం అభిప్రాయ సేకరణ కార్యక్రమం సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉంటుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సీనియర్ నేతలు, సర్పంచ్ లు, మున్సిపల్ పాలకవర్గం, మార్కెట్ పాలక వర్గం తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు హాజరై అభిప్రాయాలు తెలుపాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన కొనుగోళ్లు చేపట్టండి

**మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్**

చొప్పదండి,ప్రభాతవార్త:



కొనుగోలు కేంద్రాల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన కొనుగోళ్లు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ కోరారు. ఈ మేరకు ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అధికారుల తో వడ్ల కొనుగోలు ను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం రైస్ మిల్లర్లతో దిగుమతి అవుతున్న వడ్ల బస్తాలను లారీలలో తొందరగా ఆన్ లోడ్ చేయించి రైతుల కు సహకరించాలని మిల్లర్ల యాజమాన్యం తో మాట్లాడారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోఎస్సై ప్రత్యేక పూజలు

రామడుగు, ప్రభాతవార్త :



మండలం లోని వెలిచాలా గ్రామం లో గల స్వయంభుగా వెలిసినటువంటి శ్రీ స్తంభా లక్ష్మీ ్రనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం నాడు నిత్య కళ్యాణోత్సవం లో భాగంగా రామడుగు ఎస్సై కోదాడి రాజు పావని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వాంచారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ..కుక్కల బీభత్సం - గ్రామస్తుల్లో భయం.



**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో నిన్న ఉదయం వీధి కుక్కల సమస్య తీవ్రరూపం దాల్చింది. కుక్కల గుంపు గ్రామంలో తిరుగుతూ పశువులపై దాడులకు పాల్పడటంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఒక దూడపై తీవ్రంగా దాడి చేసి గాయపరిచినట్లు, అలాగే సమీపంలో ఉన్న మేకలను కూడా కరిచి గాయపరిచినట్లు గ్రామస్థులు తెలిపారు.గ్రామంలో గత కొద్ది రోజులుగా కుక్కల సంఖ్య పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం సమ్మర్ సెలవులు ఉండటంతో చిన్నపిల్లలు బయట ఆడుకుంటుండగా కుక్కలు గుంపులుగా తిరుగుతుండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ అరుస్తుండటంతో వృద్ధులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.పశువులపై దాడులు పెరగడం వల్ల రైతులు ఆర్థిక నష్టాన్ని కూడా ఎదుర్కొంటున్నారు. గాయపడిన పశువులకు చికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి రావడంతో అదనపు భారం పడుతోందని వారు వాపోతున్నారు. వీధి కుక్కల నియంత్రణ కోసం ఇంతకు ముందు కూడా పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించలేదని గ్రామస్తులు తెలిపారు.ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, వీధి కుక్కలను పట్టివేసి తరలించే చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# చార్వాక వృద్ధుల ఆశ్రమ స్థలంలో సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టవద్దు

**చార్వాక ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అశోక్**

**చందుర్తి / ప్రభాతవార్త:**



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో చార్వాక వృద్ధుల ఆశ్రమ స్థలంలో విద్యుత్ సబ్ స్టేషన్ ను నిర్మిచాలని చేస్తున్న ప్రయత్నన్ని విరమించాలని, వేరే ప్రాంతంలోకి సబ్ స్టేషన్ ను మార్చాలని చార్వాక వృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దప్పుల అశోక్ ప్రభుత్వాన్ని కోరారు, ఆదివారం లింగంపేట గ్రామంలో చార్వాక వృద్ధులు సమావేశమయ్యారు, ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ చార్వాక వృద్ధుల ఆశ్రమ స్థలంలో సబ్ స్టేషన్ నిర్మాణం చేపడితే వృద్ధులకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని వెంటనే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విరమించుకోవాలన్నారు, అభివృద్ధికి చార్వక ట్రస్టు అడ్డు కాదని, గ్రామపంచాయతీ తీర్మానం చేసిన స్థలంలో సబ్ స్టేషన్ నిర్మించాలన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి ఇతర ప్రాంతంలో స్థలం ఉందని గ్రామపంచాయతీ కూడా ఇతర ప్రభుత్వ స్థలంలో సబ్ స్టేషన్ నిర్మించడానికి సిద్ధంగా ఉందని ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే, అధికారులు గమనించాలన్నారు, గత ఎమ్మెల్యే రమేష్ బాబు వృద్ధుల ఇబ్బందులను గుర్తు చేసుకొని వృద్ధులకు స్థలాన్ని ఇవ్వడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో చార్వక వృద్ధుల సంఘం నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,బొంత అశోక్ రావు, జలగం కిషన్ రావు, వాసం నారాయణ,గడ్డం ఉపేందర్ రెడ్డి, ఇందూరి హన్మాండ్లు,కొట్టె లింగయ్య, గొట్టే శంకరయ్య, ఎర్రం ఆశన్న,దయ్యాలా కమలాకర్, రాగుట్ల నరేష్, ఎల్లల గంగారెడ్డి,దేవరాజు తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ షాపుల దేశవ్యాప్త బంద్ పోస్టర్ ఆవిష్కరణ

**రుద్రంగి ప్రభాత వార్త:**



ఈ నెల 20న ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు రుద్రంగి మండల కేంద్రంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ షాప్ బంద్ నిర్వహిస్తున్నట్లు, దానికి సంబందించిన వాల్ పోస్టర్ని అసోషియేషన్ సభ్యులు ఆవిష్కరించి అనంతరం ఎస్ఐ మోతీరాం వినతిపత్రం అందజేసారు. ఆన్లైన్లో మెడిసిన్ అమ్మకాలను నిషేధించాలని, కార్పొరేట్ మెడికల్ షాపుల్లో అధిక డిస్కౌం ట్లను ఆపాలని, సుపీరియర్ మెడిసిన్ విక్రయాలను నివారించాలని ఈ మూడు ప్రధాన డిమాండ్లతో బంద్ చేపడుతున్నట్లు అసోషియేషన్ సభ్యులు తెలిపారు.ఈ బందుకు ప్రజలు సహకరించాలని మండల అసోసియేషన్ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈర్ణం నవీన్, చిప్ప సుదర్శన్, మాడిశెట్టి ప్రభాకర్, లింబాద్రి, జలంధర్, అరుణ్, చింటూ, రాజు, అక్షయి రాజు పాల్గొన్నారు.

## వరదలకు ముందస్తు సన్నద్ధత

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు జిల్లాలో అధిక వర్షాల వల్ల ఏర్పడే వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు.కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో టేబుల్ టాప్ ఎక్సర్సైజ్, మాక్ డ్రిల్ కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. వివేకానంద కాలనీ, కృష్ణన్ కాలనీ, పల్సాబ్పల్లి, ములుగు ప్రాంతాల్లో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, సెర్చ్ అండ్ రెస్క్యూ చర్యలు, శాఖల మధ్య సమన్వయంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## పభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి

### మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు పిలుపు

**ప్రభాతవార్త వాజేడు**

బడిబాట ప్రణాళికలో భాగముగా ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నందు గురువారం పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బడి ఈడు వయస్సు గల ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించడం జరిగినది. అలాగే ప్రభుత్వ పాఠశాలలో గల మౌలిక వసతులు డిజిటల్ తరగతులు తి। ఆధారిత వంటి అంశాలను తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగినది. ఈ విద్యా సంవత్సరానికి మండలంలో గత విద్యా సంవత్సరం కంటే పది శాతం విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరిగేటట్టుగా సహకరించాలి. ఈ విద్యా సంవత్సరం మన మండలమునకు 6 ప్రీ ప్రైమరీ పాఠశాలలు కావాలని ప్రతిపాదనలు పంపించడం జరిగినది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామ ప్రజా ప్రతినిధులు, తల్లితండ్రులు,పూర్వ విద్యార్థులు, భాగస్వామి కావాలని సూచించారు.

## చిరకాల స్వప్నం నెరవేరుతున్న శుభఘట్టం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

మండలంలోని పసర గ్రామం అభ్యుదయ కాలనీలో మన చిరకాల స్వప్నమైన శ్రీ సీతారామాలయం నిర్మాణం, శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులతో, భక్తుల సహకారంతో ఘనంగా ప్రారంభమైంది. భక్తి, ఐక్యత, సేవా భావానికి ఇది నిలువెత్తు సాక్ష్యం.ప్రస్తుతం ప్రసిద్ధ శిల్పి విచ్చేసి దేవతా విగ్రహాల శిల్పకళ పనులను ప్రారంభించారు. రాతిపై దైవ రూపాలు చెక్కుచెదరకుండా మలిచే ఆ కళాకారుల చేతి పనితనం చూస్తే మనసు ఆనందంతో నిండిపోతుంది. ప్రతి చెక్కులో భక్తి, ప్రతి మెట్టులో శ్రద్ధ కనిపిస్తుంది.ఒక దేవాలయం కేవలం రాయి, సున్నంతో కట్టిన భవనం కాదు. అది సమాజానికి ఆధ్యాత్మిక కేంద్రం, పిల్లలకు సంస్కార కేంద్రం, పెద్దలకు శాంతి నిలయం. మన కాలనీకి ఇది గర్వకారణం. పండుగలకు, ఉత్సవాలకు, నిత్య పూజలకు ఇది వేదికగా నిలవనుంది.శ్రీ సీతారాముల కరుణతో, మన ఐక్యతతో ఈ రామాలయం త్వరలోనే పూర్తయి లోక కళ్యాణానికి దీపస్తంభంగా వెలుగొందుతుందని ఆశిస్తున్నాము.

# వేములవాడ వార్త

## వేములవాడ రూరల్ కాంగ్రెస్‌కు కొత్త నాయకత్వం

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్‌లో అధ్యక్ష నియామకం స్పష్టతకు వచ్చింది. పార్టీ అధిష్టానం మండల స్థాయిలో సంస్థాగత బలోపేతం, గ్రామాల వారీగా కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై సమర్థమైన స్పందన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని సోయినేని కరుణాకర్‌ను మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, గ్రామ స్థాయిలో కార్యకర్తలతో మమేకమై పని చేసిన అనుభవం కరుణాకర్‌కు ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా వినడం, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేయడం వంటి విషయాల్లో ఆయన చూపిన చొరవ ఈ బాధ్యతలకు కారణమైందని చెప్పారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు కరుణాకర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల వ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను విస్తరించి, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పనిచేయాలని సూచించారు. గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ నియామకంతో మండల కాంగ్రెస్‌లో కొత్త జోష్ కనిపిస్తోంది. యువత, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్యక్రమాల్లో పాల్గొనే వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు. సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై పోరాటాలు, గ్రామ స్థాయి బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు సమాచారం.పార్టీ శక్తిని గ్రామ స్థాయిలో పటిష్టం చేయడం, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం, ప్రజలకు అండగా నిలవడం లక్ష్యంగా సోయినేని కరుణాకర్ సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అధ్యక్షుడికి సన్మానం

**చందుర్తి / ప్రభాతవార్త:**



చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా గొట్టే ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతపంటి రామస్వామి నియామకం కాగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు, కిష్టంపేట సర్పంచి మోకేనపల్లి దేవరాజు, రామారావు పల్లె ఉపసర్పంచి రాములు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, నూతన అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ ఇప్పటివరకు పార్టీ అధ్యక్షుడిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన చింతపంటి రామస్వామిని శాలువాలతో సన్మానించారు, ఈ సందర్భంగాజిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతపంటి రామస్వామి, కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ లు మాట్లాడుతూ చందుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమవంతుగా కృషి చేస్తామన్నారు, రానున్న ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు, స్థానిక శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం కోసం పని చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీరాజం, బాణాల లక్ష్మారెడ్డి, ఎండి కరీం, పోతగంటి రఘుపతి, పులి నరేష్, ఎదురుగట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



స్థానిక అరవింద్ నగర్ లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మరియు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం జరిగింది. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని సందర్శించిన ప్రజాప్రతినిధులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అభినందన సభలో వారిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. హాజరైన ప్రముఖులు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ గారితో పాటు, నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, వీరబత్తిని పద్మజ శ్రీనివాస్, కౌన్సిలర్లు కోరుకంటి రాము, బోయినపల్లి ప్రశాంత్ రావు, నిమ్మల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. వీరందరికీ ఆలయ కమిటీతో పాటు, కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం. సమీండ్ల వాణి శ్రీనివాస్, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ.. త్వరలోనే యావ రోడ్ విస్తీర్ణం జరుగుతుందని, దేవుని కృప, ప్రజల ఆశీస్సులతోనే తమకు ప్రజాసేవ చేసే భాగ్యం దక్కిందని అన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా, సమాజ ఐక్యతకు ప్రతీకలని కొనియాడారు. గౌరవ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక కృషితో జగిత్యాల పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే యావర్ రోడ్ మరియు అభయాంజనేయ ఆలయ అభివృద్ధి పనులను చేపడతామని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష ్యమని స్పష్టం చేశారు. ఈ ఆధ్యాత్మిక, అభినందన కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్త మోహన్, కమిటీ కార్యవర్గ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్లకు అండగా హరి అశోక్ కుమార్

నిరాధరణ వృద్ధ తల్లి దండ్రుల తరపున ఫిర్యాదులు

గెంటేసిన కొడుకులకు, కూతుర్లకు కౌన్సిలింగ్

గత పదేళ్లుగా సీనియర్ సిటిజెన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా

సీనియర్ సిటిజెన్లకు విశిష్ట సేవలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణము బ్రాహ్మణ వాడ (పటేండ్ల వాడ) కు చెందిన రిటైర్డ్ తహసీల్దార్, న్యాయ వాది, టీ భీసీ జేఏ సీ అధ్యక్షులు, తెలంగాణ మున్నూరు కాపు సంఘం సెక్రటరీ జనరల్, పెన్షనర్స్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు అయిన హరి అశోక్ కుమార్ జగిత్యాల జిల్లాలో కనికరం లేని కొడుకుల, కోడళ్ళ, కూతుర్ల, వారసుల నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రులకు నేనున్నానంటూ అభయమిస్తూ అండగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆస్తి లాక్కొని తల్లి దండ్రులను గెంటే యడం, సరైన తిండి పెట్టకుండా చిత్ర హింసలకి గురి చేయడం, సూటి పోటీ మాటలతో మానసిక క్షోభ కు గురి చేయడం, తల్లి దండ్రులు మరణిస్తే కర్మకాండలకు రాకుండా ఉండడం వంటి కని కరం లేని వారికి కౌన్సిలింగ్ చేయడం, వినకుంటే వారి ఇంటి ముందు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు విశ్వనాతం, పి. సి. హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ప్రకాష్, అశోక్ రావు, యాకూబ్ తధితరుల బృందం ను తీసుకొని వెళ్లి ధర్నా లు చేయడం, వయో వృద్ధుల సంరక్షణ చట్టం ట్రెబ్యూనల్ చైర్మన్లు అయిన రెవిన్యూ డివిజన్ అధికారుల వద్ద కేసులు పెట్టించి పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించడం, వినని వారికి జైలు శిక్ష లు వేయించడం నిత్య కృత్యంగా ఆయన సేవలు చేస్తున్నారు. అర్ధరాత్రి ఎవరైనా కొడుకులు తల్లి దండ్రుల ను ఇంట్లోంచి గెంటి వేసిన సందర్భ పరిస్థితిలో ఆశ్రయమిచ్చి ఆధుకుంటున్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ను హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి రిటైర్డ్ ఉన్నతాధికారి అయిన పి. నర్సింహా రావు 2016 లో ఏర్పాటు చేయగా, దాని శాఖకు జిల్లా అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయిన హరి అశోక్ కుమార్ జగిత్యాల జిల్లా కేంద్రంలో టాస్కా అసోసియేషన్ కార్యాలయం ఏర్పాటు చేసి మొదటగా జిల్లా వ్యాప్తంగా 60 ఏళ్ళు దాటిన వృద్ధుల పై వేధింపుల వివరాలు సేకరించారు. ఆ సేకరణ లో జగిత్యాల జిల్లా లో 1,20,227మంది వృద్ధులు ఉండగా వారిలో 35, శాతం ఆస్తుల కోసం, 30శాతం పోషణ కోసం,, 25శాతం వైద్య ఖర్చు ల కోసం, 10శాతం ఇతర కారణాల వల్ల వేధింపులు జరుగుతున్నట్లు తేలింది. ఆ తరువాత ప్రక్రియ గా జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007రూల్స్ 2011 పై అవగాహన సదస్సులు తన అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, జిల్లా ప్రతినిధులు పి. సి. హన్మంత్ రెడ్డి, బొల్లం వి జయ్, వెలముల ప్రకాష్, ఎం. డీ. యాకూబ్, తదితరులతో కూడిన బృందాలతో అవగాహన సదస్సులు నిర్వహించడం తో నిరాధరణకు గురవుతున్న వృద్దుల్లో అవగాహన కలిగి ఫిర్యాదులు చేయడం ప్రారంభించారు. ఆలా పదేళ్లలో 869 నిరాధరణ కేసుల పరిష్కారం చేయించారు. తాజాగా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశపెట్టి తెచ్చిన చట్టం లో ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు కన్న వారిని నిరక్ష ్యం చేస్తే పోషణ కు వారి వేతనం లో 15శాతం లేదా రూ. 10 వేలు కోత విధించి ఆ వృద్ధ తల్లి దండ్రుల ఖాతా ల్లో వేసేందుకు చట్టం చేశారు. ఈ చట్టం కింద సైతం హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించిన వృద్ధులు ఆయన సాయం తో కలెక్టర్ కు ఫిర్యాదు లు చేస్తున్నారు.

-వృద్ధులకు ఆసరాగా ఉంటున్నా

హరి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు,

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా

నిరాధరణకు గురవుతున్న వయో వృద్ధులైన తల్లి దండ్రులకు ఆసరాగా ఉంటూ వారి కొడుకులకు, కోడళ్ళకు, కూతుర్లకు, వారసులకు కౌన్సిలింగ్ ఇస్తూ పరిష్కారం చూపుతున్నాం. వినని వారిపై ట్రిబ్యునల్ లో కేసులు వేయిస్తున్నాం. మా అసోసియేషన్ ప్రతినిధులతో జిల్లా డివిజన్, మండల, గ్రామాల్లో వయో వృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మెట్ పల్లి ఆర్డీవో నర్సింహా రావు ల ఆధ్వర్యంలో వయో వృద్ధుల కేసుల పరిష్కారం లో రాష్ట్రం లో నంబర్ వన్ గా జగిత్యాల జిల్లా నిలిచింది. వృద్ధుల కేసుల్లో పోలీసులు తగు చర్యలు తీసుకోవాలి. తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు కృషి తో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా ల్లో డే కేర్ సెంటర్లు, ప్రభుత్వ వృద్ధాశ్రమాలు ఏర్పాటు అవుతున్నాయి. సీనియర్ సిటిజెన్స్ సంక్షేమము కోసం రాష్ట్ర సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేసి ఆ కమిషన్ కు రాష్ట్ర చైర్మన్ గా మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పీ. నర్సింహా రావు ను చైర్మన్ గా నియమించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాం.

## ప్రతిభగల విద్యార్థులను గుర్తించాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు ఆదివారం "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా వారోత్సవములు తేదీ 11 5 26 నుండి 175 26 రోజు వరకు నిర్వహిస్తున్న సందర్భంలో ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తుందని తెలిపారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో



జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఇంత మంచి మార్కులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. అనంతరం పదవ తరగతిలో మంచి ఫలితాలు ఎస్ఎస్సి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలోని ముగ్గురు టాపర్ లకు 1. జాహ్నవి 580 మార్కులు, మోడల్ స్కూల్ కోరుట్ల ,2. ప్రణీత జడ్పిహెచ్ఎస్ గోధూర్ 578 మార్కులు ,3. సాయి చరణ్ 578 మార్కులతో జడ్పీహెచ్ఎస్ మోహన్ రావు పేట విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్ లో విద్యార్థులు నలుగురికి 1. డి. రుచిత 2. కే ఆశ్రిత 3 . కే విష్ణువర్ధన్ 4 ఎస్. శృతి లకు మరియు జిల్లా స్పోర్ట్స్ విభాగంలో జాతీయస్థాయిలో రాణించిన ముగ్గురు విద్యార్థులు 1బి. శ్రీ వర్షిని 2. సిహెచ్ రిత్విక 3. పి. నవదీప్ విద్యార్థులకు వచ్చాయని అక్కడితో సంతృప్తి చెందకుండా, ఇంటర్మీడియట్‌లో తమ ఆసక్తికి అనుగుణమైన కోర్సుల్లో చేరి మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

# ధర్మపురి వార్త

## పద్మశాలీల కులవృత్తిని బతికించుకోవడమే ప్రభుత్వ సంకల్పం

-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే

చింతకుంట విజయ రమణారావు

-ఘనంగా పద్మశాలి ప్రజా ప్రతినిధుల

ఆత్మీయ సమ్మేళనం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పద్మశాలీల కులవృత్తిని బతికించుకోవడమే ప్రభుత్వ సంకల్పమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్. ఆర్ గార్డెన్ లో జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పూర్వం గ్రామాల్లో తెల్లవారుజామునే లేచి మగ్గాలు నేస్తూ సమాజానికి వస్త్రాలు అందించిన ఘన చరిత్ర పద్మశాలీలదని, కులవృత్తినే నమ్ముకున్న ఏ కుటుంబం కూడా ఎన్నడూ దివాలా తీయలేదని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అటు రైతన్నకు, ఇటు నేతన్నకు సమానంగా అండగా నిలుస్తోందని తెలిపారు. పద్మశాలీల సంక్షేమం కోసం ప్రభుత్వం ద్వారా ఇప్పటికే సుమారు 30 కోట్ల రూపాయల వ్యక్తిగత రుణాలను మాఫీ చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర హైండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దూడం వెంకటరమణ, పద్మశాలి సహకార కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పద్మశాలీల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకెళ్లి 100 శాతం న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే సుల్తానాబాద్ తో పాటు పలు ప్రాంతాల్లో పద్మశాలి కమ్యూనిటీ భవనాలను నిర్మించామని గుర్తుచేశారు. స్థానిక సంఘం నాయకులు కోరిన విధంగా రాబోయే 2న్నర సంవత్సరాల కాలంలో ప్రతి ఏటా 20 లక్షల రూపాయల నుండి 25 లక్షల రూపాయల చొప్పున నిధులు కేటాయించి, నియోజకవర్గంలో ఎక్కడెక్కడైతే కమ్యూనిటీ హాళ్లు, పెండింగ్‌లో ఉన్న కాంపౌండ్ వాల్స్ ఉన్నాయో వాటిని పూర్తి చేస్తామని వేదిక ద్వారా హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూమి కొరత తీవ్రంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో స్థలాలు దొరక్కపోవడం వల్లే కోర్టు భవనం, మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయం, 5 కోట్ల రూపాయల మహిళా సమాఖ్య భవనాలను రాఘవాపూర్, పెద్దాపూర్ వంటి శివారు ప్రాంతాలకు తరలించాల్సి వచ్చిందన్నారు. పెద్దపల్లి పట్టణంలో పద్మశాలి భవన నిర్మాణానికి స్థలం కేటాయించే విషయమై సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ వేముల రామమూర్తితో కలిసి సమన్వయం చేసుకుంటూ, ఎక్కడ ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నా దాన్ని పరిశీలించి ఖచ్చితంగా ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు వల్లకట్ల రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల బాలరాజు, జిల్లా అధ్యక్షులు వేముల రాంమ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్, ఓదెల దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, జూలపల్లి మాజీ జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు యాదగిరి, నాయకులు కొలిపాక సత్తయ్య, స్వతంత్ర కుమార్, పలు మండలాల అధ్యక్షులు, మహిళలు, పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈఎపిసిఈటి ఫలితాలలో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:






ఈఎపిసిఈటి 2026 ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసి ఫలితాలలో "అల్ఫోర్స్" విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి కరీంనగర్ చరిత్రలో కనివిని ఎరుగని ర్యాంకులు సాధించారనీ అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్ అల్ఫోర్స్ విద్యాసంస్థలో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించి పలితాల వివరాలు వెల్లడించారు. అందులోడి. రిత్విక్ (అగ్రికల్చర్, ఫార్మసి విభాగములో) 11వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలవగా, పి.చరణ్ (ఇంజనీరింగ్ విభాగములో) 22వ ర్యాంక్ తో ద్వీతీయ స్థానంలో నిలిచాడన్నారు. సి.హెచ్. లక్ష్మీహసిని (ఇంజనీరింగ్ విభాగములో 74, నిదా (అ,ఫా) 157, పి.అక్షయ (ఇ) 251, ఎల్. అర్యన్రావు (ఇ)252, మహ్మద్ హూసేన్ (అ,ఫా) 272, వి. రుచిత (అ,ఫా) 293, ఏ. నాగసింధు (ఇ) 330, బి. అభిఘ్న (ఇ) 430, వి సుహాసిని(ఇ) 439, వి శ్రేయస్ రెడ్డి (ఇ) 487, జై. నయన్ (అ,ఫా) 505, జి చైత్ర (ఇ) 506, బి.లిఖిత్సాయి (ఇ) 538, ఎల్. అనంతసాయి (అ,ఫా) 543, కె.అక్షిత (అ,ఫా) 555, జి. లాస్యరెడ్డి (ఇ) 614, జి హర్షిత (అ,ఫా) 637, టి .హర్షిత (అ, ఫా) 697, టీ .సహస్ర (ఇ)739, జె. జస్రిత్స సాయి (ఇ)745, డి. విశ్వతేజ (ఇ) 772, యమ్. సిరిమణి (అ,ఫా) 814, సయ్యద్ మలాజోద్దిన్ (అ!! ఫా) 836, షరిన్ఫాతిమా (అ!ఫా) 898, కె. ధనుష్ (ఇ) 904, పి.చంధన(అ,ఫా) 905, యన్. జస్వంత్సాయి (అ,ఫా) 921, కె. అక్షయ (ఇ) 951, ఎల్. ప్రణయని(ఇ) 954, ఏన్. రత్నప్రకాశ్ (ఇ) 961, ర్యాంకులతో అల్ఫోర్స్ విద్యార్థులు అఖండ విజయం అందించారన్నారు. 32 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేష మన్నారు. 57 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 88 మంది విద్యార్థులు 3,000ల లోపు ర్యాంకులు, 127 మంది విద్యార్థులు 4000 ల లోపు 169 మంది విద్యార్థులు 5,000ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని పేర్కొన్నారు. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం "అల్ఫోర్స్"కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేస్తునాయని అన్నారు. ఈ మధ్య ప్రకటించబడిన ఐఐటీ(మెయిన్స్) ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం సాదించిందన్నారు. 450 మంది విద్యార్థులు ఐఐటీ(అడ్వాన్స్)కు అర్హత సాదించడం "అల్ఫోర్స్" మరో సంచలనం అని తెలిపారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ విద్యార్థుల కృషివల్ల "అల్ఫోర్స్" ఇంతటి ఘనవిజయాలు సాదించగలుగుతుందన్నారు. రాబోయే ఐఐటీ (అడ్వాన్స్) నీట్ ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" మహెన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈఎపిసిఈటి 2026 ఫలితాలలో ర్యాంకులు సాదించిన "అల్ఫోర్స్" చిన్నారులను, వారి తల్లిదండ్రులను మన: స్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని చెప్పారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యాభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన వసతులు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :






విద్యాభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకుసాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యాశాఖ విజయోత్సవం ముగింపు సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పదో తరగతి, ఇంటర్లో ఉత్తమ ప్రతిభ చూపిన. వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో రాణించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, సర్టిఫికెట్లు అందజేసి.. అభినందించారు. పదో తరగతి, ఇంటర్ లో మొత్తం 11 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించగా, లక్ష రూపాయలు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. సమ్మర్ క్యాంపులు ప్రారంభించామని, 100 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఇటీవల సర్పంచులకు కూడా విద్యా ప్రాధాన్యం పై వివరించారు. విద్యార్థుల తల్లితండ్రుల నమ్మకాన్ని పెంపొందించేలా కార్పొరేట్ కు దీటుగా బోధన, వసతులు ప్రభుత్వం దృష్టి పెడుతుందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సన్మానిస్తున్నామని తెలిపారు. 10వేల టీచర్ పోస్టులు ప్రభుత్వం భర్తీ చేసిందని, బదిలీలు, ప్రమోషన్లు కల్పిస్తుందని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేసి, విద్యాభివృద్ధి, ప్రత్యేక అంశాల్లో విద్యార్థులు, యువతకు శిక్షణ ఇస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి6వ తేదీన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను చూస్తే గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప , డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, వివిధ మండలాల ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు

# ఈఎపిసిఈటి ఫలితాలలో శ్రీచైతన్య ర్యాంకుల ప్రభంజనం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ ముకరంపురలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు టీజీ ఈఎపిసిఈటి2026 ఫలితాలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, అత్యుత్తమ ర్యాంకులతో సరికొత్త రికార్డు సృష్టించారనీ కళాశాల చైర్మెన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. ఆదివారం విడుదలైన ఫలితాలలో కళాశాల విద్యార్థులు టాప్ ర్యాంకులను కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించారని తెలిపారు. అందులోపి. స్ఫూర్తి రెడ్డి - 1338 ర్యాంకు, ఇ. అఖిల - 1390, యస్. భార్గవి - 1512, జెన్ హుస్సేన్ జాఫర్ - 2589, యస్. హారిక - 2592, యస్. రవి - 3323, మహేశ్వరి - 3455, ఎ. మనోజ్ఞ రెడ్డి - 3548, యం. సాయి సాత్విక్ - 3806, బి. సాయి అభినవ్ - 4325, బి. విష్ణు వర్ధన్ - 4824, పి. పావని రావు - 5600 ర్యాంకులు సాధించారనీ తెలిపారు. వీరితో పాటు కళాశాలకు చెందిన మరో 30 మందికి పైగా విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఉత్తమ ర్యాంకులను సాధించి ఘనత వహించారనీ పేర్కొన్నారు. ఈఎపిసిఈటి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించిన శ్రీచైతన్య విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ ఘన విజయ సంబరాల కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాల డైరెక్టర్ కల్వకోట రవీందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఏజీఎం శ్రీనివాస్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు...

# మాదిగ మహాశక్తి జెండాతోనే మాదిగల రాజకీయ విముక్తి

### -మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మాదిగ మహాశక్తి జెండాతోనే మాదిగల రాజకీయ విముక్తి సాధ్యమని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్ లో జరిగిన మాదిగ మహాశక్తి జెండా ఆవిష్కరణ అనంతరం మొదటిసారిగా పెద్దపల్లికి విచ్చేసిన సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ రోజును ఒక పండగ దినంగా భావిస్తున్నట్లు ప్రకటించారు. మాదిగ ప్రజలు అనేక సంవత్సరాలుగా అణగదొక్కబడు తున్నారని, అంటరానితనం ద్వారా రక రకాలుగా అవమానాలు ఎదుర్కోవడం ఒక భాగమైతే, అంబేద్కర్ తెచ్చిన రిజర్వేషన్లను సరిగ్గా అమలు చేయకపోవడం మరొక భాగమని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల ఫలితాలు అందరికీ చెందాల్సిన అవసరం ఉన్నప్పటికీ, దళితుల్లో కూడా కొంత మంది మాత్రమే గద్దల్లా రిజర్వేషన్లను ఎత్తుకెళ్తున్నారని మండిపడ్డారు. 78 సంవత్సరాల నుంచి మాదిగలకు ఎక్కడా చట్ట సభల్లో స్థానం లేకుండా చేయడం చాలా బాధాకరమన్నారు. మాల సోదరుల్లో చాలా మంది పేదలుగానే ఉన్నప్పటికీ, భూస్వాములు, పెత్తందారులు, ముఖ్యంగా మంత్రి వివేక్ లాంటి కుటుంబస్తులు మాత్రమే ఎదుగుతూ మిగతా వారికి అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. వివేక్ కుటుంబంలోనే 3 స్థానాలు, అక్కడ బట్టి విక్రమార్క కుటుంబంలో 2 స్థానాలు దక్కించుకుంటున్నారని, ఈ రెండు కుటుంబాలే మాల, మాదిగల హక్కులను దుర్వినియోగం చేస్తున్నాయని తీవ్రంగా ఖండించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తమ గొంతు కోసి ఈ రెండు కుటుంబాలే రిజర్వేషన్లు దోచుకుపోతుంటే ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. అందుకే 70 లక్షల మంది మాదిగలకు అండగా ఉండటానికి, వెయ్యి ఏనుగుల బలం ఉన్నటువంటి మాదిగ మహాశక్తి జెండాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బట్టి విక్రమార్క, వివేక్ కుటుంబాలు కేవలం డబ్బు సంపాదించుకోవడం కోసమే రాజకీయాలు చేస్తున్నారని, సామాజిక వర్గానికి గానీ, ప్రజలకు గానీ వీరు ఏమీ చేయడం లేదని విమర్శించారు. తాతలు, తండ్రులు, కొడుకుల నాటి నుంచి వెంకటస్వామి, వివేక్ లే ఇక్కడ లబ్ధిపొందు తున్నారని, రాబోయే రోజుల్లో వీరిని గెలవనివ్వబోమని హెచ్చరించారు. మాదిగ మహా శక్తి కోర్ కమిటీ సభ్యులు ఆసంపల్లి వాసు, తగరం శంకర్ లాల్, కౌన్సిలర్ ములుగూరి కమల్, మామిడిపల్లి బాపయ్య, కుక్క అశోక్, తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ నతానియల్, కొంకటి లింగమూర్తి, బొల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో కాంస్య పతకం

### -పోటీల్లో సత్తా చాటిన కనగర్తి విద్యార్థిని

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:

16 వ జాతీయస్థాయి ఓపెన్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2026 కనగర్తి విద్యార్థిని సత్తా చాటింది. 15,16,17 లలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో కొనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన పుట్ట శరణ్య కాంస్య పతకం సాధించినట్లు సన్రైజ్ తైక్వాండో అకాడమీ కోచ్ మంగళగిరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి 1500 మంది విద్యార్థులు పాల్గొనగా పూంసే విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించిందన్నారు. గతంలో కూడా పలుమార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో శరణ్య సత్తా చాటిందన్నారు.



# రెడ్డి సంఘం అధ్యక్షులుగా దావు సంపత్ రెడ్డి ఏకగ్రీవం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో!! రెడ్డి సంఘం అధ్యక్షులుగా దావు సంపత్ రెడ్డి రెండో సారి ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు. సుభాష్ నగర్ లోని వినాయక ఆలయ ఆవరణలో!! సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దావు సంపత్ రెడ్డిని రెండో సారి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. దీంతో పలువురు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షులు దావు సంపత్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం సంక్షేమం కోసం, సంఘ బలోపేతం, అలాగే సంఘం భవనం కోసం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని సంపత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు గుజ్జుల తిరుపతిరెడ్డి, కటుకూరి రాజిరెడ్డి, సెక్రటరీ ఎడ్ల భూమిరెడ్డి, కోశాధికారి సందీ మోహన్ రెడ్డి, కొమ్మెర మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు , ఈసీ మెంబర్లు, సంఘ సభ్యులు, సహాయ కార్యదర్శి సభ్యులు తదితరులు ఉన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని కొండపల్కల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు



ఇంటింటా పోచమ్మ బోనాలు చేపట్టి బైండ్ల పూజారులు, డప్పు చప్పుల్లతో ర్యాలీగా బయలుదేరి పోచమ్మ దేవాలయానికి చేరుకుని బోనాలు సమర్పించి, ప్రజలను చల్లగా చూడు తల్లి అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నిర్వాహకులు రంగు సంపత్ గౌడ్, దూలం మొగిలి గౌడ్, గాజుల రమేష్ గౌడ్, బొల్లం రవి, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్, మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జి గోపాగోని నవీన్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షులు దూలం దేవేంద్ర, బొంగోని రేణుక, దూలం తిరుపతి గౌడ్ గాజుల పద్మ, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# పోచమ్మ బోనాలతో పోటెత్తిన జూపాక..

## మండుటెండల్లోనూ మిన్నంటిన భక్తిసంద్రం...!

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో ఆదివారం పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. గ్రామంలోని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు మహిళా లోకం పెద్ద ఎత్తున తరలివచ్చింది. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా, భక్తులు చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తిప్రపత్తులతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగను పురస్కరించుకొని జూపాక గ్రామంలోని గౌడ కులస్తులు తమ ఇళ్లను



తోరణాలు, రంగురంగుల ముగ్గులతో ఎంతో అందంగా అలంకరించుకున్నారు. ప్రతి ఇల్లూ ఒక పెళ్లి ఇల్లా మారిపోయి పండుగ శోభను సంతరించుకుంది. బంధుమిత్రుల రాకతో గ్రామంలో కోలాహలం నెలకొంది. మధ్యాహ్నం వేళలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, అమ్మవారిపై ఉన్న భక్తితో మహిళలు నిష్టతో బోనాలను సిద్ధం చేసుకున్నారు. ప్రతి ఇంటి నుండి మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో, నైవేద్యంతో కూడిన బోనాలను నెత్తిన పెట్టుకుని పోచమ్మ గుడి వైపు కదిలారు. డప్పు చప్పుళ్లు, తీన్మార్ శబ్దాలు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపు జూపాక వీధుల గుండా అత్యంత వైభవంగా సాగింది. యువత నృత్యాలు, భక్తుల జయజయధ్వానాలతో గ్రామం మార్మోగిపోయింది.

**-- చల్లగా చూడాలంటూ ప్రత్యేక పూజలు...**

ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకున్న మహిళలు.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కొలిచే పోచమ్మ గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాన్ని సమర్పించారు. మా కుటుంబాలను, పిల్లపాపలను ఆయురారోగ్యాలతో ఉంచాలని, గ్రామాన్ని కంటికి రెప్పలా చల్లగా కాపాడాలని భక్తులు అమ్మవారిని వేడుకుంటూ తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాల్లో గౌడ కులస్తుల ప్రముఖులు, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# జూనియర్ కళాశాలలో విద్యా వారోత్సవాలు

**సైదాపూర్, ప్రభాత వార్త:**

తెలంగాణలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలు చివరి రోజు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించారు. పాఠశాల విద్యతో పాటు ఇంటర్మీడియట్ విద్యలో సమూల మార్పులు, సంస్కరణలపై బోర్డు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ విద్యా వారోత్సవాలు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు జరిగాయి. వీటిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను పెద్దఎత్తున భాగస్వామ్యం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి మొదటి సంవత్సరం టాపర్ ఆలేటి శ్రీనిజ, ఎంపిసి రెండవ సంవత్సరం గుంటి రిషిత లను కలెక్టర్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ఆంజనేయ రావు, కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ కుమార్, కృష్ణ ప్రసాద్, రాజశేఖర్, వినయ్, రాజేశం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో క్రేన్ డ్రైవర్ మృతి

**కారేపల్లి మే 17 ప్రభాతవార్త**

ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి మార్గంలో గాంధీనగర్ గ్రామ సమీపంలో పెట్రోల్ బంకు వద్ద భారీ క్రేన్ అదుపుతప్పి పడిపోయిన ఘటనలో క్రేన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సింగరేణి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. టేకులపల్లి మండలం తడికలపూడి నుండి ఖమ్మం కు క్రేన్ బయలుదేరిన భారీ క్రేన్ ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి మార్గంలో గాంధీనగర్ పెట్రోల్ బంకు సమీపాన టైర్ పేలిపోవడంతో జరిగిన ప్రమాదంలో కొత్తగూడెం కు చెందిన రాజేష్ (40) అక్కడికక్కడే చనిపోయాడు. ఖమ్మం కు చెందిన క్రేన్ యజమాని చింతా రామకృష్ణ దగ్గర ఒక నెల రోజుల నుండి డ్రైవర్ గా పని చేస్తున్నట్టు తెలిసింది. సమాచారం తెలుసుకున్న కారేపల్లి పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు.

# గుండెపోటుతో యువరైతు మృతి..

## కుటుంబానికి జేవీడి అధినేత ఆర్థిక సాయం

**కొణిజర్ల మే 17ప్రభాత వార్త :**

మండలం గుబ్బగుర్తి గ్రామానికి చెందిన యువ రైతు పొన్నెబోయిన శ్రీను (42) ఆదివారం గుండెపోటుతో అకాల మరణం సంభవించడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొన్నది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దంతాల ప్రశాంతి, ప్రముఖ వ్యాపార వేత్త జేవీడి అధినేత డాక్టర్ కుంచపు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు మృతదేహన్ని సందర్శించి నివాళ్ళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుబూతిని తెలిపి, కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలున్నారు. అందరితో కలివిడిగా ఉండే శ్రీను అనుకోని విధంగా మృతి చెందటంతో, కుటుంబ సభ్యులకు కన్నీరు, మున్నీరుగా విలపించడంతో..గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీటీసీ మీటు దంతాల నరసింహారావు దాదాసాహెబ్ తదితరులున్నారు.

# ఐదుగురు వ్యక్తుల పై బైండోవర్ కేసులు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

పశువుల అక్రమ రవాణా విషయంలో ఐదుగురు వ్యక్తులపై ఆదివారం బైండోవర్ కేసులు నమోదు చేసి తహసిల్దార్ వద్ద హాజరు పరిచినట్లు దుమ్ముగూడెం సిఐ టి వెంకటప్పయ్య తెలిపారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు

# మృతుడి కుటుంబానికి సాయం

**గూడూరు, మే 17, ప్రభాతవార్త**

గూడూరుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త తంగళ్లపెల్లి వెంకన్న ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకుడు బుడిగె సతీష్గౌడ్ తన వంతు సాయంగా వెంకన్న కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందజేయగా ఇతర నాయకులు బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, నాయకులు వాంకుడోతు కొమ్మాలునాయక్, బీరం శ్రీపాల్రెడ్డి, జమ్ముల హేమలతారెడ్డి, ఉపసర్పంచ్ చంటి స్వామి, అర్రెం వీరస్వామి, రాసమల్ల యాకయ్య, ఎలమందల శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్స్ కు దరఖాస్తులు ఆహ్వానం

**కేసముద్రం, మే 17, ప్రభాతవార్త**

మండలంలోని కల్వల ఆదర్శ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఈనెల 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పరిమి నవీన్ తెలిపారు. ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈనెల 13 నుంచి కొనసాగుతున్నదని, ఎంపికైన విద్యార్థుల జాబితాను మే 27న ప్రకటించి 28 నుంచి 30 వరకు ధృవపత్రాల పరిశీలనతో పాటు ప్రవేశ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసిసిఇసి, ఏసి ఈ, కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఏసిఈ గ్రూపులో అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులు బోధించబడతాయని తెలిపారు. పదో తరగతిలో సాధించిన మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తామని, బాలికల కోసం 100 మందికి ఉచిత హాస్టల్ సదుపాయం ఉన్నందున జిల్లాలో ఏ ప్రాంతానికి చెందిన విద్యార్థులైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మెరిట్ ప్రకారం ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.